నరేంద్రమోదీవి మైండ్ గేమ్ రాజకీయాలు

ఇండియా కూటమితోనే భారత రాజ్యాంగ పరిరక్షణ : సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ

"ఓటమి భయంతోనే నరేంద్రమోదీ మైండ్ గేమ్, దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడు. అయోధ్య రాముని వదలి... మంగళసూత్ర రాజకీయాలకు తెరదీశాడు. 400సీట్లు ఇస్తే భారత రాజ్యాంగం మార్చేందుకు మోదీ కుట్ర చేస్తున్నాడు. భారత రాజ్యాంగ పరిరక్షణ ఇండియా కూటమితోనే సాధ్యం.

వార్త మెయిన్‌లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 10 మే 2024 8పేజీలు

ఎర్రదండు కదిలింది

తిరుపతి సీపీఐ ఎన్నికల ప్రచారహోరు

ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతిలో ఎర్రదండు కదిలింది. వందలాది మంది ఎరుపు రంగు దుస్తులు ధరించి ముందుకు సాగుతుంటే... వీధులన్నీ ఎరుపుమయ్యాయి. ఈ ఎరుపును చూసిన తిరుపతి వాసులు జనంలో ఇంత చైతన్యం వచ్చిందా అని నివ్వెర పోయారు. కంకి, కొడవలి గుర్తు ఉన్న ఎర్రజెండా చేతబట్టి... గజ్జె కట్టి... డప్పు కొడుతూ ప్రజానాట్యమండలి సభ్యులు విప్లవ గీతాలు ఆలపిస్తుంటే జనంలో మనమూ వారితో కలుద్దామా అనే భావన ఏర్పడింది.

వార్త మెయిన్‌లో,8లో

పేదల కోసం ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన ఘనత

కమ్యూనిస్టులదే

- సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ

విశాలాంధ్ర- తిరుపతి: తిరుపతి నగరంలో 25 కాలనీలను నిర్మించి వేలాదిమంది పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ పేర్కొన్నారు. గురువారం ఉదయం రేణిగుంట రోడ్డులోని కృష్ణారెడ్డినగర్‌లో సిపిఐ తిరుపతి అసెంబ్లీ అభ్యర్థి మురళిని గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ప్రచారం చేశారు. ముందుగా కామ్రేడ్ కృష్ణారెడ్డి స్థూపానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఆనాడు భూపోరాటం ద్వారా కృష్ణారెడ్డి కాలనీ ఏర్పాటు చేసి వందలాది మంది పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడం జరిగిందని గుర్తుచేశారు. పేదలకు సమస్య రాగానే కనిపించే కమ్యూనిస్టు పార్టీని ఈ ఎన్నికలలో ఆదరించాలనికోరారు. కార్మిక వర్గ నేతగా ఎదిగి నేడు తిరుపతి అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న మురళిని గుర్తు అయిన కంకి కొడవలికి ఓట్లువేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఓటర్లు సానుకూలంగా స్పందించి భూ పోరాటాలను స్మరించుకున్నారు. మహిళలు మంగళహార తులతో స్వాగతం పలికారు. కమ్యూనిస్టు పార్టీకి ఓటు వేసుకొని అవకాశం రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొనడం గమనార్హం. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు, జిల్లా కార్యదర్శి పి.మురళి,నగర కార్యదర్శి విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పెంచలయ్య,రాధాకృష్ణ ,ప్రభాకర్, శశి,నదియా,చలపతి,చిత్తూరు జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి నాగరాజు, నగర కార్యదర్శి సుబ్రహ్మణ్యం,లక్ష్మి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో

రాజీ పడొద్దు

ప్రశాంత ఎన్నికలకు సమన్వయంతో పనిచేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించ డానికి అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని... విధి నిర్వహణలో ఎవరూ రాజీ పడొద్దని కలెక్టరు ప్రవీణ్ కుమార్ సూచిం చారు. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల కోసం రానున్న నాలుగు రోజుల్లో చేపట్టాల్సిన విధులపై ఆర్వో, ఏఆర్వో, సెక్టార్ అధికారులు, బీఎల్వో తదితర ఎన్నికల సంబంధిత అధికారులకు గురువారం కలెక్టరు ప్రవీణ్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. .పోలింగ్ విధులకు హాజరయ్యే పోలింగ్ పార్టీ సంక్షేమం బాధ్యతగా నిర్వహించాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు సెక్టర్ అధికారుల, రూట్ మొబైల్ ల పాత్ర కీలకం అన్నారు. రిటర్నింగ్ అధికారులు వారి నియోజక వర్గంలో ప్రశాంతంగా ఎన్నికలు సజావుగా జరిగేలా సమన్వ యంతో పక్కా ప్రణాళికతో అప్రమత్తంగా నిర్వహించాలని కలెక్టరు సూచించారు. రిటర్నింగ్ అధికారి, సెక్టర్ అధికారులు పోలింగ్ కేంద్రాలు సందర్శించి అన్ని వసతులు ఉన్నాయా లేదా అని ధృవీకరించుకోవాలన్నారు. సెక్టార్ అధికారి రిటర్నింగ్ అధికారికి, బూత్ స్థాయి అధికారికి మధ్య అనుసంధానకర్తగా ఉంటారన్నారు. పోలింగ్ రోజుకు ముందు రోజు మధ్యాహ్నం నుంచి పోలింగ్ కేంద్రానికి

2లో

ఎన్నికల ఏజెంట్లు ఉదయం 5 గంటలకే

పోలింగ్ కేంద్రాలకు రావాలి

- 167 - తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్

విశాలాంధ్ర-తిరుపతి: మే 13 వ తేదీ పోలింగ్ రోజున ఉదయం 5గంటలకే అభ్యర్థులు, ఏజెంట్లు రావాలని 167 - తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ఏజెంట్ అదే పోలింగ్ స్టేషన్ లేదా పక్కన ఉన్న పోలింగ్ స్టేషన్‌లో ఓటర్ అయి ఉండాలని తెలిపారు. తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో పోలింగ్ ఏజెంట్‌ను నియమించడంలో ఇబ్బంది ఏర్పడితే, పోలింగ్ ఏజెంట్ తప్పనిసరిగా ఎపిక్ కార్డ్ / ఎన్నికల కమిషన్ సూచించిన

2

రాజీ పడొద్దు

(మొదటి పేజీ తరువాయి) వచ్చే పోలింగ్ పార్టీ 6 మందికి, మైక్రో అబ్జర్వర్ కు బీఎల్వో లు భోజన, వసతి ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. మూడు రోజుల ముందు బీఎల్వో కనీస మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సెక్టర్ అధికారులు ఈ విషయం ధృవీకరించు కోవాల్సి ఉంటుందన్నారు. వీల్ చైర్స్, ఓటర్ అసిస్టెన్స్ డెస్క్, టాయిలెట్స్, తాగు నీరు, నీడ ఏర్పాటు ఉన్నాయా అని చూసుకోవాలన్నారు. పోలింగ్ డే మేనేజ్మెంట్ సిస్టమ్ (పీడిఎంఎస్) ద్వారా అన్ని పోల్ డే రోజున రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రిసైడింగ్ అధికారికి, బూత్ లెవెల్ అధికారులకు, సెక్టార్ అధికారులకు ఈ పీడీఎంఎస్ పై ఒక వర్చువల్ సమావేశం ఏర్పాటు చేసుకుని ఈ అంశంపై అవగాహన కల్పించాలని రిటర్నింగ్ అధికారికి సూచించారు. పోలింగ్ రోజు మాక్ పోల్, పోలింగ్ పర్సంటేజ్ రిపోర్టింగ్, ఈవిఎం సీలింగ్, పోలింగ్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత రిసెప్షన్ కేంద్రంలో ఈవీఎం లు, సంబంధిత నివేదికలు పీవోలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. సెక్టర్ అధికారులు డీఈవోకు కళ్లు, చెవులు వంటి వారన్నారు. సెక్టార్ అధికారులు, రూట్ మొబైల్ ప్రతి రెండు గంటలకు ఒకసారి వారి పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఏదైనా సమస్య లుంటే సత్వరమే రిటర్నింగ్ అధికారికి తెలియజేయాలని కోరారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సెక్టార్ అధికారి, రూట్ మొబైల్ వారి రోల్ చాలా ముఖ్యమని సూచించారు. సాధారణ, వ్యయ పరిశీలకులు, పోలీస్ పరిశీలకులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఈసీఐకి నివేదిస్తుంటారన్నారు. సెక్టర్ అధికారులు పోలింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించాలన్నారు. పోలింగ్ సిబ్బంది వెల్ఫేర్ కొరకు సంబంధిత అధికారులు పక్కాగా చర్యలు ఉండాలన్నారు. అలాగే ఓటరుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారు పోలింగ్ వేసే విధంగా పర్యవేక్షించాలని సూచించారు. రిటర్నింగ్ అధికారి తమ నియోజక వర్గంలో పూర్తి బాధ్యత ఉండాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలో త్రాగు నీరు, షేడ్, మెడికల్ టీమ్ ఓఆర్ఎస్, ఫ్లూయిడ్స్ ఏర్పాటు, వీల్ చైర్స్ తదితరాలు ఉండాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. ప్రిసైడింగ్ అధికారి, సంబంధిత టీమ్ పోలింగ్ కేంద్రానికి బస్సులో బయల్దేరాల్సి ఉంటుందని, సెక్టార్ అధికారి, రూట్ మొబైల్ వారితో పాటు పోలింగ్ కేంద్రానికి వెళ్లాల్సి ఉంటుందన్నారు. చంద్రగిరి, తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గంలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ ఉంటారన్నారు. హాఫ్ సెక్షన్ సీఏపీఎఫ్ కేంద్ర బలగాలు ఉంటాయని తెలిపారు. పోలింగ్ స్థానాల్లో వీడియోగ్రఫీ ఏర్పాటు ఉంటుందన్నారు. పోలింగ్ రోజున ఎంసీసీ, సి-విజిల్ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా కేంద్రం నుంచి అన్ని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలిస్తూ అప్రమత్తంగా చర్యలు ఉంటాయని తెలిపారు. పోలింగ్ కేంద్రం నుండి పోలింగ్ పూర్తి అయిన వెంటనే ఈవీఎం లను నేరుగా రిసెప్షన్ కేంద్రంలో అందజేయాల్సి ఉంటుందని... ఎలాంటి నిర్లక్ష్య వైఖరి ఉండరాదన్నారు. పోలీస్ శాఖ నుంచి బందోబస్తు ఏర్పాటు ఉంటుందని తెలిపారు. రిటర్నింగ్ అధికారి తన స్థాయిలో మానిటరింగ్ కొరకు టీవీ ఏర్పాటుతో పర్యవేక్షణ ఉండాలని సూచించారు. మీడియాలో కానీ, లేదా ఏదైనా ఇన్స్ట్రక్షన్ జిల్లా కేంద్రం నుండి వస్తే సత్వరమే దానికి హాజరయ్యేలా ఒక అధికారికి బాధ్యతలు కేటాయించాలని సూచించారు. జిల్లా కేంద్రం నుంచి సీనియర్ అధికారి సమన్వ యం ఉంటుందని తెలిపారు. అవసరమైన చోట బ్యారికేడింగ్ ఏర్పాటు చేసుకో వాలని సూచించారు. రిటర్నింగ్ అధికారులు వారి పరిధిలో ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులు పక్కాగా పూర్తి చేసి ఎఎస్డి లిస్ట్ తయారీ కావాలని, పోలింగ్ సిబ్బంది సరిపడా వచ్చారా అనేది, పోలింగ్ పార్టీ కి అన్ని ఏర్పాట్లు చేయాలని, ఫిమేల్ పోలింగ్ సిబ్బందికి ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ఉండేలా చూడాలని ఆదేశించారు. యుద్ధం, ఎన్నికలు ఎంతో ప్రణాళికా బద్ధంగా బాధ్యతగా చేపడితేనే మంచి ఫలి తాలు ఉంటాయని తెలిపారు. వలంటీర్లను ఎన్నికలలో వాడరదని, ఎన్నికల కమి షన్ మార్గదర్శకాల మేరకు అన్ని చర్యలు ఉండాలని సూచించారు. నోడల్ అధికా రులు వారి బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు. ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ మాట్లాడుతూ...46 రూట్ మొబైల్ లు ఏర్పాటు చేశామని, ఎస్హెచ్ఓ లు, ఎస్డీపీవోలు, సీనియర్ పోలీస్ అధికారులు అదనపు ఎస్పి తగినంత పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు ఉంటుందని తెలిపారు. ఈ సమావే శంలో ధ్యానచంద్ర, అదితి సింగ్, ఇతర అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికా రులు,అదనపుఎస్పీ వెంకట్రావు, జిల్లా నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలకు రావాలి

(మొదటి పేజీ తరువాయి) ఏదైనా ఇతర ప్రత్యామ్నాయ పత్రాన్ని కలిగి ఉండాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్ తన ఫోటోను అతికించి ఫారం-10లో ఒరిజినల్ నియామక పత్రాన్ని తీసుకురావాలి. ఏజెంట్లు పెన్ను, పేపర్, పెన్సిల్ మరియు ఆ పోలింగ్ స్టేషన్ యొక్క తాజా ఎలక్టోరల్ రోల్ కాపీని తీసుకురావాలని తెలిపారు. ఓటు వేసేందుకు గుర్తింపు కార్డు తప్పనిసరి.ఓటు వేసేందుకు వచ్చే వారు తమ వెంట ఓటర్ గుర్తింపు కార్డు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు, ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, పాన్ కార్డు, పాస్ పోర్టు, సర్వీస్ గుర్తింపు కార్డు, వికలాంగుల గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, డ్రైవింగ్ లైసెన్స్, స్మార్ట్ కార్డు(రిజిస్ట్రార్ జనరల్ జారీ చేయబడినది), పించన్ ధృవీకరణ పత్రము, ఉద్యోగి గుర్తింపు కార్డు లలో ఏదో ఒకటి తప్పక తీసుకు రావాలని 167 - తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ తెలిపారు. మాక్ పోల్ నిర్వహణ:- పి. ఓ. 13-05-2024 ఉదయం 05.30 గంటలకు మాక్ పోల్ను ప్రారంభిస్తారు. కాబట్టి, పోలింగ్ ఏజెంట్లు ఉదయం 5గంటలకే పోలింగ్ కేంద్రాలు చేరుకుని ముందే రిపోర్ట్ చేయాలి. ఏజెంట్లు హాజరు కానప్పటికీ, పి.ఓ. మాక్ పోల్ నిర్వహణను కొనసాగిస్తారని 167 - తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ ఆ ప్రకటనలో తెలిపారు.

ఓట్ల కోసం కుల, మతాల 'కుంపటి'

- ప్రధాన రాజకీయ పార్టీల తీరుపై విమర్శలు

విశాలాంధ్ర-తొట్టంబేడు : 'మతం మత్తు మందు. కులం పెంట కుప్ప' అంటుంటారు. అయితే సార్వత్రిక ఎన్నికల వేళ ప్రధాన రాజకీయ పార్టీలు ఓట్ల కోసం కులం, మతం పేరుతో మనుషులను విడదీస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుతం కుల, మత రాజకీయాలు ఎక్కువయ్యాయి. ఈ పరిణామాలు ఎక్కడికి దారితీస్తాయోనని ప్రజలు ఆందోళన చెందుతు న్నారు. ప్రతి రాజకీయ పార్టీకి అనుబంధ సంఘాలుంటాయి. కార్మికులకు ట్రేడ్ యూనియన్‌లు... మహిళలకు మహిళా సంఘాలు... యువకులకు యువజన సంఘాలుంటాయి. చారిత్రకంగా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేకంగా సంఘాలున్నాయి. అయితే వీటిలో అన్ని రాజకీయ పార్టీల వారుంటారు. ఇప్పటి వరకు ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ఎవరు ఏ కులానికి చెందినా... మహిళ, యువజన సంఘాల సమావేశాలు నిర్వహించి తమ పార్టీలకు ఓట్లు వేయించుకోవడం జరుగుతోంది. కానీ ఎప్పుడూ లేని విధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంతో పాటు ఇతర నియోజకవర్గాల్లో కులాల వారీగా ఆత్మీయ సమావేశాలంటూ గ్రామాల నుంచి జనాలను తోలి బల ప్రదర్శన చేస్తున్నారు. గమనార్హమైన అంశమేమంటే ఒక్కో పార్టీ అన్ని కులాల ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఇందులో ఒకరికొకరు పోటీ పడుతున్నారు ఇక్కడే ప్రమాదం పొంచి వుంది. ఒక కులం ఆత్మీయ సమావేశం ఒక పార్టీ నిర్వహించితే... అందుకు పోటీగా అదే కులం ఆత్మీయ సమావేశం మరొక పార్టీ ఏర్పాటు చేస్తోంది. వీళ్ల స్వార్థం కోసం ప్రజలను కులాల వారీగా విభజించితే ముమ్మందు సంభవించే ప్రమాదకర పరిణా మాలు గురించి రాజకీయ పార్టీల నేతలు ఆలోచన చేస్తున్నట్లు లేదు. ఓట్ల ఆరాటం తప్ప మరొకటి కన్పించడం లేదు. ఇప్పటికే గ్రామాల్లో...చివరకు పట్టణంలో ఘర్షణలు జరిగే వాతావరణం ఉంది. అసలే ఎన్నికల సమ యం. మద్యం అందు బాటులో ఉంటుంది. తాగిన మైకంలో తమ పార్టీ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి వెల్లువెత్తారని ఒకరు తొడ గొడితే... ప్రత్యర్థి పార్టీకి చెందిన వారు సవాళ్లు చేసే ప్రమాదముంది. ఒకే కులంలోని వారే కొట్టుకునే అవకా శముంది. అంతిమంగా రాజకీయం పోయి కులం తెర మీదకు వస్తుంది. తమను ఎమ్మెల్యే గా గెలిపించితే నియోజకవర్గాన్ని స్వర్గ తుల్యం చేస్తానని పోటీ పడుతున్న అభ్యర్థులు... ఆచరణలో నియోజకవర్గాన్ని ఉద్ధరించడం అటుంచి ఆయా కులాల్లో సఖ్యతగా వున్న వారిలో తగాదాలు పెంచి పోలీసు స్టేషన్ లు ఎక్కించుతారేమో..? 1952 సాధారణ ఎన్నికల నుంచి చూస్తున్నాం. ఎప్పుడూ ఇలాంటి కుల గజ్జి ప్రజలకు ఏ రాజకీయ పార్టీ వారు అంట గట్ట లేదు. ఇప్పుడే ఎందుకు ఈ దుష్ట విధంగా అమలు జరుగుతోందో అవగతం కావడం లేదు. నియోజక వర్గంలో లక్షలాది మందికి సేవ చేసి ఆదర్శంగా ఉండ వలసిన నేతలు ఇక నైనా ఈ నికృష్ట విధానానికి స్వస్తి పలక వలసి ఉంది. నేటి సమాజానికి మతం, కులం క్యాన్సర్ లాంటివి. మతం, కులం పక్కన బెట్టి... ఏ కులం వారున్నా వార్డుల వారీగా లేదా.. మహిళ, యువజనుల వారీగా ఆయా పార్టీ అభిమానులతో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసుకుంటే రేపు ఎన్నికైన తర్వాత అన్ని కులాల వారికి సహాయం చేయవచ్చు. ఇప్పుడు వాగ్దానాలు చేస్తున్నట్లు ఒక్కో కులానికి ఎన్ని కాలనీలు నిర్మించ గలరు? వారికి కళ్యాణమండపాలు నిర్మించ గలరు? ప్రతి వ్యక్తికి ఏదో ఒక పార్టీ యెడల అభిమానం ఉండ వచ్చు. అది నేరం కాదు. రాజ్యాంగం కల్పించిన హక్కు. అంతే గాని మతాలకు, కులాలకు రాజకీయ రంగు పూచే హక్కు ఎవరికి లేదు. రాజకీయ పార్టీల నేతలు ఇకనైనా ఆలోచించి కుల, మత రాజకీయా లతో ప్రజలమధ్య కుంపటి పెట్టకుండా నిస్వార్థ రాజకీయం చేయాల్సి ఉంది.

13వ వార్డులో అజీజ్ ఖాన్ ప్రచారం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని 13వ వార్డులో వైసీపీ మైనారిటీ సెల్ తిరుపతి పార్లమెంట్ జిల్లా కార్యదర్శి పఠాన్ అజీజ్ ఖాన్, షంషీర్, ఇమ్రాన్ ఆధ్వర్యంలో గురువారం ముమ్మరంగా ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సౌమ్యుడు, మంచి మనసున్న వ్యక్తి, నియోజకవర్గ సమస్యలపై అవగాహన కలిగి ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.కార్యక్రమంలో సంధాని, రఫీ, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

18న శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల కోటా విడుదల

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన ఆగస్టు నెల కోటాను మే 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.ఈ సేవాటికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం మే 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు మే 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయి. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవాటికెట్ల కోటా, అదేవిధంగా శ్రీవారి ఆలయంలో ఆగస్టు 15 నుండి 17వ తేదీ వరకు నిర్వహించనున్న వార్షిక పవిత్రోత్సవాల సేవా టికెట్లను మే 21వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన ఆగస్టు నెల కోటాను మే 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. అలాగే ఆగస్టు నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను మే 23న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించిన ఆగస్టు నెల ఆన్ లైన్ కోటాను మే 23వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది.వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేం దుకు వీలుగా ఆగస్టు నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను మే 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల ఆగస్టు నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను మే 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.తిరుమల, తిరుపతిలలో ఆగస్టు నెల గదుల కోటాను మే 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.మే 27న తిరుమల - తిరుపతి శ్రీవారి సేవ కోటా ఉదయం 11 గంటలకు, నవనీత సేవ మధ్యాహ్నం 12 గంటలకు, పరకామణి సేవ మధ్యాహ్నం 1 గంటకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. https://ttdevas thanams.ap.gov.iఅవెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

చిల్లకూరులో మేరిగమురళి ప్రచారం

విశాలాంధ్ర-చిల్లకూరు: మండలకేంద్రం చిల్లకూరులో గూడూరు అసెంబ్లీ నియోజక వర్గం వైఎస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి మేరిగ మురళీధర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పేదల సంక్షేమ పథకాలు గత 5 సంవత్సరాలుగా కొనసాగిస్తూ , నేరుగానే లబ్దిదారుల బ్యాంకు ఖాతాలలోకి నగదు జమ చేసిన విషయం ఎవరూ మరచిపోరని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి మరోసారి అత్యదిక సీట్లతో గెలవడం తథ్యం అన్నారు. మే 13 న జరగబోయే ఎన్నికలరోజున ఫ్యాన్ గుర్తుపై ఒక ఓటు తనకు, మరో ఓటు యంపి అభ్యర్థి గురుమూర్తికి వేయాలని కోరారు. సీనియర్ నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, యద్దల నరేంద్ర రెడ్డి, స్థానిక నాయకులు నందవరం సుబ్బారావుకొకోలు చంద్రశేఖర్, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనే జనరంజకం

- వైకాపా అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - గూడూరు : ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి పాలనే జనరంజకమని స్వచ్ఛాంధ్ర ఛైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ అన్నారు. గురువారం గూడూరు పట్టణ 5వ వార్డులో వైసిపి నాయకులు హాషిం ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. నవాజుకట్ట, పీఎస్ఆర్ పార్కు ప్రాంతంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరో మూడు రోజుల్లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేసి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. జగన్ ఐదేళ్ల పాలన జనరంజకంగా ఉందని మళ్లీ అదే పాలన, సంక్షేమం అభివృద్ధి కోసం జగనన్నను సీఎం చేసుకోవాలన్నారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగా మురళీధర్ను, ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయా ప్రాంతాల్లోని మహిళలు వైసీపీ నాయకులకు మంగళ హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దుమ్ మొహిదీన్, మైనారిటీ నాయకులు హాషిం, జలీల్, పఠాన్ అజీజ్ ఖాన్, షేక్ సంధాని, గోకుల్ కృష్ణ, శ్రీనాథ్, శ్రీను, నవాజ్, సాద్, సుహేల్, యస్దాని, ఇమ్రాన్, జమీర్, మైనారిటీలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తమ ప్రభుత్వంలో మంచి జరిగి ఉంటేనే

ఓటేసి గెలిపించండి

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటే గౌడ్

విశాలాంధ్ర - పెద్దపంజాణి: మండలంలోని రాయలపేట నందు ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైఎస్సార్ సీపీ పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థి యన్.వెంకటేగౌడఓటేసే ముందు మీకు ఎవరి వల్ల మంచి జరిగిందోదో ఆలోచన చేయండి ఈ ఎన్నికలు ఐదేళ్ల భవిష్యత్తువైయస్ జగన్‌కు ఓటేస్తే.పథకాలు కొనసాగుతాయని ఇంటింటా అభివృద్ధి జరుగుతుంది పొరపా టున బాబుకు ఓటేస్తే పథకాలు ముగింపే 59 నెలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం మేనిఫెస్టోలోని 99శాతం హామీలను నెరవేర్చాం చంద్రబాబు పేరు చెప్తే ఒక్క పథకమైనా గుర్తుకొస్తుందా 2014లో ఆయన చేసిన మోసాలు గుర్తున్నాయ రైతు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా మళ్లీ ఇప్పుడు కొత్త కొత్త మోసాలతో వస్తున్నారునమ్ముతారా మే-13 వ తేదీనా జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు ఒకటి ఎమ్మెల్యే కి, రెండోది ఎంపీ కి వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరిన పలమనేరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యన్. వెంకటేగౌడ కోరారు

FORMAT C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about Criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (public interest foundation & Ors. Vs Union of India & Anr.)

Name and address of Candidate: **AMARANATHA REDDY N, S/o Late Ramakrishna Redy N, Resident of Kelavathi Village, Thurlapalli Post, Peddapanjani Mandal, Chittoor District, A.P**

Name of Political party: **TELUGU DESAM PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **ANDHRA PRADESH MEMBER OF LEGISLATIVE ASSEMBLY**

Name of the Constituency: **174-PALAMANERU**

I, AMARANATHA REDDY (Name of Candidate) a candidate for the above mentioned election.

Declare for public information the following details about my Criminal antecedents:

(A) Pending Criminal cases

S. No.	Name of the court	Case No and dated	Status of case (s)	Section (s) of Acts concerned and of brief description of offence (s)
1.	Hon'ble 1st Addl., Judicial Magistrate of First Class, Madanapalli, (Annamayya Dist).	FIR.No.79/2023, Dt: 08-08-2023, Mudivedu P.A. Annamayya (Dt), A.P.	Crime Stage	Under section - 120b, 147, 148, 153, 307, 115, 109, 323, 324, R/W 149 IPC Criminal Conspiracy, rioting by formed themselves into unlawful assembly by armed with deadly weapons The alleged allegations punishable under sections-120b: Criminal Conspiracy. 147: Rioting. 148:Rioting, armed with deadly weapons. 153: Giving provocation with intent to cause riot. 307: Attempt to Murder. 115: Abetment of offence punishable with with death or imprisonment for life if offence not committed. 109: Punishment of abetment if the act abetted if committed in consequence and where no express provision is made for its punishment. 323: Punishment for voluntarily causing hurt. 324: Voluntarily causing hurt by dangerous weapons. 506: Punishment for criminal intimidation. R/W 149 IPC: Every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object
2.	Hon'ble Judicial Magistrate of First Class, Thambalapalle (Annamayya Dist).	FIR.No.56/2023, Dt: 05-08-2023, Molakalacheruvu, P.S.Annamayya (Dt), A.P.	Crime Stage	Under section - 143, 341, 153, 153-A, 290, 506, R/W 34 IPC Criminal Conspiracy, rioting by formed themselves into unlawful assembly by armed with deadly weapons. The allege allegations punishable under sections - 143: Whoever is a member of an unlawful assembly, shall be punished. 341: Wrong full restraint. 153: Giving provocation with intent to cause riot. 153-A: Promoting enmity between different groups. 290: Punishment for public nuisance in cases not otherwise provided for. R/W 34 IPC: Act done by several persons in furtherance of common intention. 506: Punishment for criminal intimidation. R/W 34 IPC: Acts done by several persons in furtherance of common intention.
3.	Hon'ble 1st Addl., Judicial Magistrate of First Class, Madanapalli, (Annamayya Dist).	FIR.No.74/2023, Dt: 04-08-2023, Mudivedu P,S, Annamayya (Dt), A.P.	Crime Stage	Under section- 307, 341, 352, 336, 506 IPC, 25 (1-B)a Arms Act Threatened and assaulted. The alleged allegations punishable under section- 307: Attempt to Murder. 341: Wrong full restraint. 352: Assault or criminal force otherwise than on grave provocation 336: Act endangering life or personal safety of others. 506: Punishment for criminal intimidation. 25(1-B)a Arms Act: Whoever, by using force, takes the firearm from the police or armed forces.
4.	Hon'ble Judicial Magistrate of First Class, Palamaner.	FIR.No.20/2023, Dt: 04-02-2023, Palamaner Urban P.S.Chittoor (Dt), A.P.	Crime Stage	Under section- 341, 188, 290 R/W 34 IPC Conducting Public meeting by using Mike, sound system. The alleged allegations punishable under sections- 341: Wrong full restraint. 188: Disobedience to order duly promulgated by public servant. 290: Punishment for public nuisance in cases not otherwise provided for. R/W 34 IPC: Acts done by several persons in furtherance of common intention.
5.	Hon'ble Judicial Magistrate of First Class, Chittoor.	FIR.No.16/2023, Dt: 03-02-2023, Bangarupalyam U.P.S. Chittoor (Dt).	Crime Stage	Under section- 353, 290, 188, 341 R/W IPC By keeping Mile and loud speakers without prior permissions. The alleged allegations punishable under sections - 353: Assault or criminal force to deter public servant from discharge of his duty. 290: Punishment for public nuisance in case not otherwise provided for. 188: Disobedience to order duly promulgated by public servant. 341: Wrong full restraint. R/W 34 IPC-Acts done by several persons in furtherance of common intention.
6.	Hon'ble 1st Addl., Judicial Magistrate of First Class, Chittoor.	FIR.No.7/2023, Dt: 08-02-2023, Narsingrayanipet a, (N.R.Peta) P.S. Chittoor (Dt)	Crime Stage	Under section: 188, 341, 290 R/W 34 IPC Conducting a meeting without permission from the concerned superior officers The alleged allegations punishable under sections-188: Disobedience to order duly promulgated by public servant. 341: Wrong full restraint. 290: Punishment for public nuisance in cases not otherwise provided for. R/W 34 IPC- Acts done by several persons in furtherance of common intention
7.	Hon'ble V Addl., Judicial Magistrate of First Class, Tirupati.	FIR.No.501/2022, Dt: 17-10-2022, Tiruchanur P.S, Tirupati (Dt).	Crime Stage	Under section - 341, 188 IPC Formed a group and obstructed the national highway road. The alleged allegations punishable under sections- 341: Wrong full restraint. 188: Disobedience to order duly promulgated by public servant.
8.	Hon'ble 4th Addl., Judicial Magistrate of First Class, Chittoor.	FIR.No.334/2022, Dt: 24-09-2022,Chittoor II-Town, Urban P.S. Chittoor (Dt).	Crime Stage	Under section- 143, 341, 353 R/W 149 IPC Unlawful assembly, conducted rally, wrongfully restrained to the moving vehicles on the road. The alleged allegations punishable under sections 143: Whoever is a member of an unlawful assembly, shall be punished. 341: Wrong full restraint. 353: Assault or criminal force to deter public servant from discharge of his duty.R/W 149 IPC: Every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
9.	Hon'ble V Addl., Judicial Magistrate of First Class, Tirupati.	FIR.No.295/2022, Dt: 20-07-2022, Tiruchanur P.S. Tirupati (Dt).	Crime Stage	Under section - 151 Cr.P.C. Part of Preventive measure The alleged allegations punishable under sections-151: Knowingly joining or continuing in assembly of five or more person after it has been commanded to disperse. Likely to cause a disturbance of the public peace.
10.	Hon'ble 1st Addl., Judicial Magistrate of First Class, Chittoor.	FIR.No.52/2022, Dt: 05-04-2022, Puthalapattu P.S. Chittoor (Dt)	Crime Stage	Under section - 151 Cr.P.C. Part of preventive measure The alleged allegations punishable under sections- 151: Knowingly joining or continuing in assembly of five or more persons after it has been commanded to disperse. Likely to cause a disturbance of the public peace.
11.	Hon'ble Judicial Magistrate of First Class, Palamaner, Chittoor Dist.	FIR.No.22/2022, Dt: 16-02-2022, Baireddypalli P.S. Chittoor (Dt). C.C.No.102/2023, Hon'ble Judicial Magistrate of 1st Class, Palamaner, Chittoor (Dt).	Summ ons Stage	Under section - 143, 341, 353, 506 R/W 149 IPC An unlawful assembly, restrained the complainant during legitimating his duties. The alleged allegations punishable under sections- 143: Whoever is a member of an unlawful assembly. shall be punished. 341: Wrong full restraint. 353: Assault or criminal force to deter public servant from discharge of his duty. 506: Punishment for criminal intimidation. R/W 149 IPC: Every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
12.	Hon'ble Addl., Judicial Magistrate of First Class, Kuppam, Chittoor Dist.	FIR.No.161/2021, Dt: 14-11-2021, Gudupalli P.S. Chittoor (Dt).	Crime Stage	Under section- 143, 353, R/W 149 IPC An unlawful assembly and obstructed the complainant while he was discharging his legitimate election duties. The alleged allegations punishable under sections- 143: whoever is a member of an unlawful assembly, shall be punished. 353: Assault or criminal force to deter public servant from discharge of his duty. R/W 149 IPC: Every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
13.	Hon'ble Addl., Judicial Magistrate of First Class, Kuppam, Chittoor Dist.	FIR.No.324/2021, Dt: 08-11-2021, Kuppam Utban P.S Chittoor (Dt).	Crime Stage	Under section- 143, 147, 353, 427, R/W 149 IPC, 3 PDPPA An unlawful assembly, Criminally trespassed into the commissioner chamber, damaged the mirror in the door of commissioner's chamber The alleged allegations punishable under sections-143: Whoever is a member of an unlawful assembly, shall be punished 147: Rioting. 353: Assault or criminal force to deter public servant from discharge of his duty. 427: Mischief causing damage to the amount of fifty rupees. R/W 149 IPC: Every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object. 3 PDPPA: Mischief causing damage to public property.
14.	Hon'ble Judicial Magistrate of First Class, Palamaner.	FIR.No.296/2021. Dt: 20-10-2021, Palamaner Urban P.S Chittoor (Dt). C.C.No. 1298/2021, Hon'ble Judicial Magistrate of 1st Class, Palamaner, Chittoor (Dt).	Summ ons Stage	Under section - 341, 188, R/W 34 IPC Conduction Dharna on main road, wrong fully restrained the vehicular passage and caused in convenience to the general public by raising slogans The alleged allegations punishable under sections-341: Wrong full restraint. 188: Disobedience to order duly promulgated by public servant. R/W 34 IPC: Acts done by several persons in furtherance of common intention.
15.	Hon'ble 1st Addl., Judicial Magistrate of First Class, Mangalagiri.	FIR.No.924/2021, Dt: 17-09-2021, Thadepalli P.S. Guntur (Dt)	Crime Stage	143, 341, 188, 269, 270 R/W 149 IPC Trying to enter into the D.G.P. Office without any permission. The alleged allegations punishable under sections-143: Whoever is a member of an unlawful assembly, shall be punished. 341: Wrong full restraint. 188: Disobedience to order duly promulgated by public servant. 269: Negligent act likely to spread infection of disease dangerous to life. 270: Malignant act likely to spread infection of disease dangerous to life. R/W 149 IPC: Every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
16.	Hon'ble Addl., Judicial Magistrate of First Class, Kuppam, Chittoor Dist.	FIR.No.191/2021, Dt: 16-09-2021, Rallabudugur P.S Chittoor (Dt). C.C.No.220/2022, Hon'ble Addl., Judicial Magistrate of First Class, Kuppa, Chittoor (Dt)	Summ ons Stage	Under section - 143, 341, 506, 188 IPC. 59 DMA-2005, 3 EDA An unlawful assembly took a rally and sat on the road. The alleged allegations punishable under sections- 143: Whoever is a member of an unlawful assembly, shall be punished. 341: Wrong full restraint. 506: Punishment for criminal intimidation. 188: Disobedience to order duly promulgated by public servant. 59 DMA-2005: previous sanction of the Central Government or the State Government, as the case may be, or of any officer authorized in this behalf, by general or special order, by such Government. 3 EDA: Any person disobeying any regulation or order made under this Act shall be deemed to have committed an offence punishable under section 188 of the Indian Penal Code (45 of 1860).
17.	Hon'ble Judicial Magistrate of First Class, Palamaner, Chittoor Dist.	FIR.No.238/2021, Dt: 16-09-2021, V.Kota Urban P.S. Chittoor (Dt).	Crime Stage	Under section - 143, 341, 506, 188 IPC, 59 DMA-2005, 3 EDA An unlawful assembly, took a rally and sat on the road. The alleged allegations punishable under sections- 143: Whoever is a member of an unlawful assembly. shall be punished. 341: Wrong full restraint. 506: Punishment for criminal intimidation. 188: Disobedience to order duly promulgated by public servant. 59 DMA-2005: previous sanction of the Central Government or the State Government, as the case may be, or of any officer authorized in this behalf, by general or special order, by such Government. 3 EDA: Any person disobeying any regulation or order made under this Act shall be deemed to have committed an offence punishable under section 188 of the Indian Penal Code (45 of 1860).
18.	Hon'ble 4th Addl., Judicial Magistrate of First Class, Chittoor	FIR.No.453/2021, Dt: 13-07-2021, Chittoor 1 Town P.S. Chittoor (Dt)	Crime Stage	Under section - 151 Cr.P.C Part of preventive measures The alleged allegations punishable under sections-151: Knowingly joining or continuing in assembly of five or more persons after it has been commanded to disperse. Likely to cause a disturbance of the public peace.
19.	Hon'ble Judicial Magistrate of First Class, Palamaner, Chittoor Dist.	FIR.No.60/2021, Dt: 01-03-2021, Palamaner Urben P.S Chittoor (Dt).	Crime Stage	Under section - 151 Cr.P.C Part of preventive measures The alleged allegations punishable under sections-151: Knowingly joining or continuing in assembly of five or more persons after it has been commanded to disperse. Likely to cause a disturbance of the public peace.
20.	Hon'ble Judicial Magistrate of First Class. Palamaner, Chittoor Dist.	FIR.No.562/2020, Dt: 26-10-2020, Palamaner Urben P.S Chittoor (Dt).	Crime Stage	Under section - 151 Cr.P.C Part of preventive measures The alleged allegations punishable under sections-151: Knowingly joining or continuing in assembly of five or more persons after it has been commanded to disperse. Likely to cause a disturbance of the public peace.
21.	Hon'ble IV Addl., Judicial Magistrate of First Class, Tirupati, Tirupati Dist.	FIR.No.504/2020, Dt: 20-09-2020, Alipiri P.S Tirupati Urban (Dt).	Crime Stage	Under section- 341, 188, R/W 34 IPC Making Dharna against T.T.D and without following Covid-19 instructions. The alleged allegations punishable under sections- 341: Wrong full restraint. 188: Disobedience to order duly promulgated by public servant. R/W 34 IPC : Acts done by several persons in furtherance of common intention.
22.	Hon'ble Judicial Magistrate of First Class. Palamaner, Chittoor Dist.	FIR.No.50/2020, Dt: 14-03-2020, V.Kota Urban P.S Chittoor (Dt). C.C.No.569/2020, Hon'ble Judicial Magistrate of 1st class, Palamaner, Chittoor (Dt)	Summ ons Stage	Under section - 341, 171-F, 188 R/W 34 IPC, 32 PA-1861 Conducted a rally by bursting fire crackers The alleged allegations punishable under sections- 341: Wrong full restraint. 171-F: Punishment for undue influence or personation at an election 188: Disobedience to order duly promulgated by public servant. R/W 34 IPC: Acts done by several persons in furtherance of common intention. 32 PA-1861: Every person opposing or not obeying the orders issued under the last three preceding sections, or violating the conditions of any license granted by the District Superintendent or Assistant District Superintendent of Police of the use of music, or for the conduct of assemblies and processions.
23.	Hon'ble Judicial Magistrate of First Class, Palamaner, Chittoor Dist.	FIR.No.137/2015, Dt: 29-08-2015, Palamaner Urben P.S Chittoor (Dt).	Crime Stage	Under section - 151 Cr.P.C Part of preventive measures The alleged allegations punishable under sections-151: Knowingly joining or continuing in assembly of five or more persons after it has been commanded to disperse. Likely to cause a disturbance of the public peace.
24.	Hon'ble Spl Judge for Trail of cases for elected for MP's & MLA's at Vijayawada.	FIR.No.34/2007, Dt: 21-07-2007, D.Hirehal P.S Ananthapur (Dt). C.C.No.50/2018, (Old C.C.No.119/ 2009) Special court for trial of criminal cases relating to elected MPs and MLAs at Vijayawada of A.P. State.	Trail State	Under section - 143, 188, 447, 186, 506 IPC, R/W 149 IPC Violation of MRO Proceedings. The alleged allegations punishable under sections- 143: Whoever is a member of an unlawful assembly shall be punished. 188: Disobedience to order duly promulgated by public servant. 447: Punishment for criminal trespass. 186: Whoever voluntarily obstructs any public servant in the discharge of his public functions. 506: Punishment for criminal intimidation. R/W 149 IPC: Every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object

Sd/- Amaranatha Reddy N, 174-Palamaneru Candidate

భయపెట్టడమే రాజకీయం అనుకుంటే

ప్రజలు మీకు రాజకీయ సమాధి కడతారు: పల్లినేని,గౌస్‌బాషా

విశాలాంధ్ర – చంద్రగిరి: భయపెట్టడం, బేదిరించడమే రాజకీయం అనుకునే వైసీపీ నాయకులకు ప్రజలు రాజకీయ సమాధి కడతారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ బాషా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జరగబోయే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం ఖరారు కావడంతో వైసిపి నాయకులు చేస్తున్న ఉడత బెదిరింపులకు ఎన్డీయే నాయకులు అయిన జనసైనికులు టిడిపి బిజెపి నాయకులు ఎవరు భయపడరన్నారు. వైసిపి నాయకులు భయపెట్టేందుకు బెదిరిస్తే, భయపడేందుకు వారేమీ వైసిపి పేటిఎంబ్యాచ్ కాదని పవన్ కళ్యాణ్ చంద్రబాబు స్ఫూర్తితో నిండిన జనసైనికులు అన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన సౌలభ్యంతో నచ్చిన పార్టీ జెండాను చేతబట్టి ప్రచారం చేసుకోవడంతో పాటు, నచ్చిన పార్టీకి ఓట్లు వేసుకొనే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని, గ్రామాల్లో వైసిపి నాయకులు రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేయాలని చూస్తే, చూస్తూ ఊరుకోబోమన్నారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఈసీ నిబంధనలను అనుసరిస్తూ ప్రచారం చేసుకోవడంతో పాటుగా ఓటు హక్కుని వినియోగించుకోవాలని కోరారు. జరగబోయే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ రావడం ఖాయమని, చిత్తూరు ఎంపీగా తెదేపా ఉమ్మడి అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాదరావు, ఎంఎల్ఏగా పులివర్తినానికి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

గ్రామాలలో మొదలైన వరి నాట్లు

విశాలాంధ్ర – దొరవారిసత్రం : దొరవారిసత్రం మండల పరిధిలోని తనయాలి, బుదురు, ఉచ్చూరు, తల్లంపాడు, లింగం పాడు, అక్కరపాక తదితర గ్రామాల్లో వరి నాట్లను వేస్తున్నారు. వేసవి తాపానికి తట్టుకోనే 1010 రకాల వరి పంటను రైతులు ఎంచుకొని పంట పొలాల్లో నాట్లు వేస్తున్నారు. గత వారం రోజుల నుండి వాతావరణంలో మార్పు రావడం అన్నదాతలు వరి పంటను వేయుటకు సంసిద్ధాలు చేస్తున్నారు. వరి పంట నాట్లు వేస్తున్నారు.ప్రభుత్వ మాత్రం ఎలాంటి రైతులకు సబ్సిడీలో విత్తనాలు గాని, మందులు గాని అందించడం లేదని పలు రైతులు ఆందోళన చేస్తున్నారు. పెట్టుబడి మాత్రం బారెడు పెడుతున్నాము దిగుబడులు మాత్రమే అంతంత మాత్రం అందుతున్నాయని రైతులు అంటున్నారు.

పేటలో పడకేసిన పారిశుధ్య పనులు

ప్రజలకు కలుషిత తాగునీరే దిక్కు

పైప్ లైన్ లీకేజీలను పట్టించుకోని మున్సిపల్ అధికారులు

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో పలు ప్రాంతాల్లో తాగునీటి పైప్ లైన్ లీకేజీల కారణంగా ఆయా ప్రాంతాల ప్రజలకు కలుషిత తాగు నీరే దిక్కు అవుతుంది. కళ్ళ ముందు పైపులైన్లు లీకేజీలు కనబడుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదన్న విమర్శలు వినబడుతున్నాయి.పలు ప్రాంతాలలో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుంది.ప్రజలు తమ రాకపోకలను ఆ మురికి నీటి మీదనే కొనసాగిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లోతువానిగుంట ప్రాంతంలో గత మూడు వారాలుగా తాగునీటి కొళాయిల్లో డ్రైనేజీ నీరు కలిసి వస్తుంది.మునిసిపాలిటీ వారు సరఫరా చేస్తున్న తాగునీరు కంపు కొడుతుండడంతో ఆ ప్రాంత ప్రజలు ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల వద్ద నుండి తాగునీరు కొని తెచ్చుకుంటున్నారు. తమ ప్రాంతంలో తాగునీటి కొళాయిల్లో డ్రైనేజీ కాలవనీరు కలిసి వస్తున్నాయని మున్సిపల్ అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. అసలే వేసవికాలం, ఆపై డ్రైనేజీ నీరు సరఫరా అవుతుండడంతో డయేరియా వంటి అంటు వ్యాధులు ప్రబులుతాయని ఆ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పట్టణంలో కరెంట్ ఆఫీస్ సమీపంలో అంజనీ టవర్స్ వద్ద వెంకటగిరి రహదారిపై గత కొంతకాలంగా తాగునీటి పైపులైన్ లీకేజై నీరు మడుగు కడుతుంది. జువ్వలపాలెం ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద నూతనంగా ఏర్పాటు చేసిన పైప్ లైన్ గత వారం రోజులుగా లీకేజ్ అయి బ్రిడ్జి కింద జలపాతం ఏర్పడింది.మున్సిపాలిటీ అధికారులు, పాలకులు పైపులైన్ల లీకేజీలను అరికట్టి స్వచ్ఛమైన తాగని అందించాలని ప్రజలు కోరుతున్నారు. తాగునీరు కలుషిత విషయమై నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డిని వివరణ కోరగా పైపులైన్లు మరమ్మత్తులు చేయిస్తామని తెలిపారు. అలాగే లోతువాని గుంట ప్రాంతంలో తాగునీటి సరఫరా కోసంప్రత్యేకంగా రెండు బోర్లు వేసి ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందువల్ల నూతన పైప్ లైన్ వేయలేకపోతున్నామని, పైప్ లైన్ ల ఏర్పాటు విషయమై కలెక్టరు దృష్టికి తీసుకుపోయినట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం పైప్ లైన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం వాటర్ ట్యాంకు ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

నిస్వార్ధపరుడికి ఓటేయండి

-స్వతంత్ర అభ్యర్థి శ్రీనివాసులురెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను గెలిపిస్తే నిజాయితీగా పని చేస్తాననీ, నిస్వార్థంగా అభివృద్ధి చేసి చూపిస్తానని పేదేసిగారి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. సాధారణ ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న వేళ శ్రీనివాసులురెడ్డి గురువారం పట్టణంలో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా పరిష్కారం కాని సమస్యలు ఎన్నో ఉన్నాయని చెప్పారు. అయితే గత పాలకులు సమస్యలు పరిష్కరిస్తామంటూ హామీలిచ్చారే కానీ, ఏనాడూ దృష్టి సారించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే స్కిట్ కు పూర్వ వైభవం తెస్తానన్నారు. ఏరియా ఆసుపత్రిని కార్పొరేట్ సాయి ఆస్పత్రిగా తీర్చిదిద్ది పేదలకు ఇక్కడే మెరుగైన వైద్యం అందేలా చేస్తానన్నారు. మన్నవరంతో పాటు కొత్త పరిశ్రమలను తీసుకొచ్చి స్థానికులకు 60 శాతం ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్లో ఉన్న ఎస్ఎస్ కెనాల్, మల్లెమడుగు, చెల్లూరు డ్యామ్లను పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు తాగు, సాగునీరందేలా చేస్తానని స్పష్టం చేశారు. యువత క్రీడల్లో రాణించి దేశానికి ప్రాతినిధ్యం వహించేలా విరివిగా క్రీడా ప్రాంగణాలు నిర్మిస్తామని చెప్పారు. ఈ నెల 13న బ్యాట్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. భాస్కర్ రాజు, రామకృష్ణారెడ్డి, చంగల్ రాయలు, అనిల్ కుమార్, సునీల్, నాదముని, మునిరత్న, జేసీ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం రావాలంటే

కాంగ్రెస్‌కు ఓట్లు వేయండి

- జిల్లా డీసీసీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్

విశాలాంధ్ర - పలమనేరు : రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలంటూ, అదేవిధంగా వైసీపీ పార్టీకి ఓట్లు వేసి మోసపోవద్దని, చిత్తుగా ఓడించాలని జిల్లా డీసీసీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ పిలుపునిచ్చారు. గురువారం మున్సిపాలిటీ లో నీలకుంట, బొమ్మిదొడ్డి, టీచర్స్ కాలనీ, బ్యాంకర్స్ కాలనీ, గుడియాతం రోడ్డు ,చర్చ్ వీధి ,కసాయి వీధి, కె వి స్ట్రీట్, కాకాతోపు, రంగాపురం, గాంధీనగర్, గంటవూరు తదితర ప్రాంతాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉపాధి హామీ కూలీకి కనీసం 400 రూపాయలు వేతనం రోజుకు ఇవ్వడం జరుగుతుందని, రైతులకు రుణ మాఫీ రెండు లక్షల వరకు, ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు గ్యారెంటీ, యువతకు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా మే 13న జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి శివ శంకర్ కు చేయి గుర్తుపై ఓట్లు వేసి అదేవిధంగా చిత్తూరు ఎంపీ అభ్యర్థి జగపతికి చేయి గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఇంటింటా ప్రచారంలో కాంగ్రెస్ పార్టీకి అపూర్వస్పందన లభించింది. పోటుగారి భాస్కర్ ఓటర్లతో ఆప్యాయంగా పలకరిస్తూ, నవ్వుతూ చెయ్యి గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. వైసిపి ప్రభుత్వం గతంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను సిపిఎస్ రద్దు చేస్తామని ఉద్యోగు లను మోసం చేయలేదా, అదేవిధంగా సంపూర్ణ మద్య నిషేధం చేశాకే ఓట్లు అడగతానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ఏ ముఖం పెట్టి ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. ఐదు సంవత్సరాలలో ఒక్క డీఎస్సీ కూడా పెట్టకుండా నిరుద్యోగ యువతను మోసం చేయలేదా అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలోసిపిఐనియోజక కార్యదర్శి సుబ్రమణ్యం, సిపిఎం నాయకులు ఓబులరాజు,భువనేశ్వరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిసి సెల్ చైర్మన్ చిరంజీవి, రవీంద్ర రెడ్డి,చిట్టిబాబు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

రేణిగుంటలో వైకాపా కార్యాలయం సీజ్

విశాలాంధ్ర - రేణిగుంట: రేణిగుంటలో వైకాపా కార్యాలయాన్ని ఎన్నికల అధికారులు సీజ్ చేసిన సంఘటన చోటుచేసుకుంది. రేణిగుంట ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఉన్న వైకాపా కార్యాలయంను ఎంపీడీవో చిరంజీవి రిటర్నింగ్ అధికారి గురువారం సీజ్ చేశారు. వైకాపా కార్యాలయం పై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఎన్నికల అధికారులు పార్టీ కార్యాలయం సందర్శించి కార్యాలయంలో ఉన్న పలు ఎన్నికల సామాగ్రిని స్వాధీనం చేసుకొని పార్టీ కార్యాలయం సీజ్ చేసారు. కార్యాలయానికి ఉన్న రంగులను తొలగించారు. ఈ ఘటనపై ఎంపీడీవో చిరంజీవిని వివరణ కోరగా ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ బూత్ కు 200 మీటర్లు సమీపంలో పార్టీ కార్యాలయం ఉన్న కారణంగా సీజ్ చేశామని తెలిపారు.

టిడిపిలోకి చిట్టెం శంకరయ్య గౌడ్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణంలోని పానగల్ ప్రాంతానికి చెందిన వైసిపి నాయకులు చిట్టెం శంకరయ్య గౌడ్ తన అనుచరు లతో కలిసి గురువారం టిడిపి జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. టిడిపిలో చేరిన శంకరయ్య గౌడ్ ను పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తూ శంకరయ్య గౌడ్ ను రిషితా రెడ్డి అభినందించారు. ఈసందర్భంగా శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల వైసిపి అవినీతి అరాచక పాలనలో ఎన్నో ఇబ్బందులకు గురయ్యామని రాష్ట్ర పునర్నిర్మాణం భవితరాల భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యమని శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తోనే సాధ్యమని టిడిపిలో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రావిళ్ళ మునిగిరాజ నాయుడు, చెంచయ్య నాయుడు, దశరథ ఆచారి, జయ కృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో వైకాపా ప్రచారం జోరు

విశాలాంధ్ర - వి.కోట: ఎన్నికలు సమీస్తుండటంతో మండలంలో ప్రచారం ఊపందుకుంటుండగ వైకాపా ఒక అడుగు ముందుకు సాగుతోంది. వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడ భార్య పావనీగౌడ ఎమ్మెల్యే సొంత మండలం వి. కోట లోని పద్దెనిమిది పంచాయతీలలో నెల రోజులుగా సుడిగాలి పర్యటన చేశారు. ప్రతి గ్రామం ప్రతిగడపకూ వెళ్లి తన భర్త వెంకటేగౌడ ను మరో సారి మీ ఓటు ద్వారా ఆశీర్వదించాలని కోరుతున్నారు. మండలంలో చివరి రోజుగా గురువారం స్థానిక ఎంపీపీ యువరాజ్ సొంత పంచాయతీ చింతమాకులపల్లి పంచాయతీ లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పావనీగౌడ మాట్లాడుతూ తన భర్త వెంకటేగౌడ ఎమ్మెల్యే కాక ముందే ఎన్నో సామాజిక కార్యక్రమాల ద్వారా అప్పట్లోనే నియోజకవర్గం మొత్తం ఎంతో మందిని ఆదుకోవడం తో పాటు ముఖ్యంగా చదువు పై ఆయనకున్న అఖ?ర పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు కృషి చేయడం. అలాగే వారికి పుస్తకాలు ఇతరత్రా సామాగ్రి అందించడంతో నియోజకవర్గ ప్రజలు అక్కున చేర్చుకొని వారే ఎమ్మెల్యే గా 33 వేల ఓట్ల మెజార్టీతో గెలుపించుకున్నారని. అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో నియోజకవర్గంలో ని ప్రతి గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. ప్రస్తుతం పలమనేరు నియోజకవర్గం లో మంచి జరగాలంటే వెంకటేగౌడకు మాత్రమే సాధ్యమని వెంకటేగౌడ పై నమ్మకంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరో సారి ఎమ్మెల్యే అభ్యర్థి గా నిలిపారని తెలిపారు. రానున్న పదమూడో తేదిన ఫ్యాను గుర్తుపై ఎమ్మెల్యే కు ఒక ఓటు ఎంపీకీ మరో ఓటు చొప్పున ప్రతి ఒక్కరూ రెండు ఓట్లు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఎంపిపి యువరాజ్ మాట్లాడుతూ మేనిఫెస్టో లో ఏదైనా ఇస్తామని చెబితే ఇచ్చే అలవాటు దేశంలోనే కేవలం ఒక్క ఏపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో మాత్రమే సాధ్యమని. అందుకే ఆయన ఇచ్చే అవకాశం ఉన్న పథకాలనే చెప్పారని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లా తప్పుడు హామీలు ఇవ్వడం జగన్మోహన్ రెడ్డి కి అలవాటు లేదని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మయ్య, ముదరందొడ్డి సింగిల్ విండో చైర్మన్ గోపిరెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య సలహాదారు ఎస్. ఎ. గౌస్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి దవనం భక్త, మైనార్టీ నాయకులు సయ్యద్ షహమీర్, వైకాపా యువత బాలాజీ, కార్యకర్తలు సి. వి అనంద్ రెడ్డి, సి. బి. కరుణాకర్ రెడ్డి, టి. ఎన్. గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

200 ఎరుకుల కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణానికి చెందిన 200 ఎరుకుల కుటుంబాలు గురువారం టీడీపీలో చేరారు. గురువారం గూడూరు టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ నాయకులుసొంగా శీనయ్య ఆధ్వర్యంలో సొంగ అనంద్ వారి అనుచరులు 200 ఎరుకల కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అలాగే ఎలక్ట్రా నిక్ ఓటింగ్ మిషన్‌లో ఓటు ఎలా వేయాలనే విషయాన్ని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మణి, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, చెంగయ్య, నాయుడు, పోలమ్మ, డేగ సుబ్రహ్మణ్యం, శ్రీరామ్, వెంక టేష్, పెద్దయ్య, అనురాధమ్మ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సత్రవాడ సారథ్యంలో

మిట్టకండ్రిగ పసుపుమయం

- ఎన్‌డిఏ కూటమి అభ్యర్థుల గెలుపుకు విశేష కృషి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే సత్ర వాడ మునిరామయ్య తనయులు,, టిడిపి నాయకులు సత్రవాడ ప్రవీణ్ ఆధ్వర్యంలో టిడిపి-బిజెపి-జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, తిరుపతి ఉమ్మడిపార్టీ ఎంపీ అభ్యర్థి వెలగపల్లి ప్రసాద్‌రావుల విజయం కోసం మిట్ట కండ్రిగలో తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు మిట్టకండ్రిగ, పానగల్లు గ్రామంలో ఎన్నికలు ప్రచారం చేశారు. దీంతో మిట్టకండ్రిగ, పానగల్లులో మునిపెన్నో డు లేని రీతిలో ఆయా పార్టీలు జండాలు చేతబట్టి గడపగడపకు తిరుగుతూ సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి బొజ్జల సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా, కమలం గుర్తుపై ఓట్లు వేసి వరప్రసాద్ రావుని ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మిట్ట కండ్రిగ, హౌసింగ్ బోర్డ్ కాలనీ, పాన గల్లు పసుపుమయంగా మారింది. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం నాయకులు సత్రవాడ ప్రవీణ్, ప్రకాష్ నాయుడు, కంటా రమేష్, రమేష్‌బాబు, మునిశేఖర్ గౌడ్, 28వ వార్డు మిల్లు బాబు, గంగిరెడ్డి, భాస్కర్ గౌడ్, లీలా మోహన్, జై కృష్ణ యాదవ్ 29వ వార్డు ఇంచార్జ్ గోపి యాదవ్, మురళి, పూ జారి ముత్తు, 30 వ వార్డు ఇంచార్జ్ మోహన్ గౌడ్, దొరబాబు గౌడ్,గణేష్ రాయల్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీయే ఎమ్మెల్యే.ఎంపి అభ్యర్థులను గెలిపించండి

-ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక/దళిత సంఘాలు నాయకులు

విశాలాంధ్ర – పలమనేరు : తెలుగుదేశం.జనసేన.బిజెపి.కూటమి లో భాగంగా పోటీ చేస్తున్న పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.అమర్ నాథ్ రెడ్డి.చిత్తూరు ఎంపి అభ్యర్థి ప్రసాదరావు లను అఖండ మెజారిటీతో గెలిపించాలని దళిత సంఘాలు నాయకులు పిలుపునిచ్చారు.స్థానికపలమనేరు ప్రెస్ క్లబ్ లో విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ.ఎస్టీ.సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లి చడం. అదేవిధంగా ఎస్సీ.ఎస్టీ.కార్పొ రేషన్ లకు సంబంధించిన నిధులు రాష్ట ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారని వారుధ్వజమెత్తారు. గత 5.సంవత్సరాల్లోదళితుల పై జరుగుతున్న దాడులు,దౌర్జన్యాలు కులవివక్ష లు దళితులను చంపి డోర్ డెలివరీ చేయడం వంటి అన్యాయాలు అక్రమాలు జరుగుతున్న జగన్ నోరు విప్పకపోవడం ఖండించకపోవడం చూస్తుంటే అతని కను సన్నల్లోనే ఇవన్నీ జరిగాయని ఈ విధంగా దళితులకు అన్యాయం చేశాడని నిర్ధారణ అవుతుంది అనీ ఆయన మండిపడ్డారు.ప్రస్తుత చిత్తూరు వైసీపీ ఎంపీ రెడ్డప్ప దళితులకు చేసిందేమీ లేదు అగ్రవర్ణాలకు ఊడిగం చేసింది తప్పా ఏనాడు దళితుల సంక్షేమం కోసం ఇన్ని అక్రమాలు జరుగుతున్న దళితులద వైపు పోరాడక తన పార్లమెంటు సీటు కోసం అగ్రవర్ణాల వ్యక్తుల వారి పాదాలకు మొక్కడం క్షమించరా నేరంగా పరిగణిస్తున్నామని తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్ర బాబు నాయుడు గత ప్రభుత్వం లో తొలగించిన సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తానని తిరిగి తీసుకొస్తానని, ఎలక్షన్ మేనిఫెస్టో నందు తెలిపినందుకు దళిత ప్రజా సంఘాలు వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ. స్టేట్ జనరల్ సెక్రెటరీ రంగవల్లి మున స్వామి. దళిత ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు లు కొమ్మెట్ట ధనంజయ రావు పాల్గొన్నారు.

ఓటర్లకు తాయిలాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రధాన రాజకీయ పార్టీలు ఓటర్లకు తాయిలాలు పంపిణీ చేస్తున్నారు. వైసీపీ, తెలుగుదేశం పార్టీలు పోటాపోటీగా తాయిలాలు అందిస్తున్నారు. వైసీపీ వారు వలంటీర్ల సాయంతో బహిరంగంగానే ఇంటింటికీ పంపిణీ చేస్తున్నారు. శ్రీకాళహస్తిలో ఎలాగైనా రెండవ పర్యాయం విజయం సాధించాలనే పట్టుదలతో బియ్యపు మధుసూదనరెడ్డి పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఓటర్లకు రూ.2వేలు నగదుతో పాటు మహిళా ఓటర్లను ఆకట్టుకోవడం కోసం ఒక ముక్కు పుడక, ఒక జత చెవి రింగులు, చీర పంపిణీ చేస్తున్నారు. ఈ పంపిణీ కార్యక్రమం రెండు రోజులుగా సాగుతోంది. ఇక తెలుగుదేశం పార్టీ వారు కూడా ఓటు రూ.2వేలు చొప్పున పంపిణీ చేస్తున్నారు. ఓటర్లకు పట్ట పగలే రాజకీయ పార్టీల వారు తాయిలాలు అందిస్తున్నప్పటకీ ఎన్నికల అధికారులు మౌనం వహిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసులు మాత్రం చెంచులక్ష్మీకాలనీ సమీపంలో ఓ గోదాంలో వైసీపీ వారు దాచిన 3,250 చీరలను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి సలీం, బుల్లెట్ జయశ్యామ్, సాధన మున్నారాయల్‌లపై కేసు నమోదు చేశారు. శ్రీకాళహస్తితో పాటు తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో కూడా ఓటర్లకు తాయిలాలు ముమ్మరంగా పంపిణీ చేస్తున్నారు.

వైసీపీలో చేరిన మాజీ సర్పంచ్

విశాలాంధ్ర – గంగాధర నెల్లూరు : గంగాధర నెల్లూరు మండలం అంబోదరపల్లి టిడిపి మాజీ సర్పంచ్ మోసెస్ తన అనుచరులతో వైసిపి మండల కన్వీనర్ పూర్ణచంద్రా రెడ్డి, మండల రైతు అధ్యక్షులు బలరాంరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. టిడిపి మాజీ సర్పంచ్ మోసెస్ ను సింగల్ విండో అధ్యక్షులు వేల్కూరు బాబు రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చూసి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి, చిత్తూరు ఎంపీ రెడ్డప్ప విజయానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, సర్పంచ్ సంఘ అధ్యక్షులు ఏకాంబరం, జిల్లా రైతు అధ్యక్షుడు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

పలువురు యువత టీడీపీలో చేరిక

విశాలాంధ్ర – గంగవరం : గంగవరం మండలానికి చెందిన పలువురు వైకాపా యువత ఆ పార్టీని వీడి గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ మేరకు గంగవరం మండలం గంగ్రాజు పల్లి పంచాయితీకి చెందిన భూపతి, లక్ష్మీనారాయణ మరియు ఉల్లిగుంట గ్రామానికి చెందిన శివరాజులు మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డి శేఖర్, శ్రీకాంత్,రామకృష్ణ, వెంకటేష్, వెంకి తదితరులు ఉన్నారు.ఇక అదే విధంగా ఎగువ వేమనపల్లికు చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి గణేష్ పార్టీలో చేరగా మాజీ మంత్రి అమరనాథ రెడ్డి తనయుడు ప్రసేన్ రెడ్డి టీడీపీ కండువా వేసి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, రెడ్డెప్ప, మునెప్ప, కృష్ణప్ప, బాబు, శ్రీరాములు, చలపతి, చంద్ర, దేవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : ఎన్డీఏ కూటమి అభ్యర్థులు బొజ్జల సుధీర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా, వరప్రసాద్‌ను ఎంపిగా గెలిపించాలని రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ఓటర్లను కోరారు. శ్రీకాళహస్తి, చంద్రగిరి, తిరుపతి నియోజకవర్గాల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, పులివర్తి నాని, జంగాలపల్లి శ్రీనివాసులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయన గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రేణిగుంట మండలంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజయం కోసం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అరాచక పాలన అంతమొందించి తెలుగుదేశం-జనసేన-బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్యను పెంచండి

ఉపాధి హామీ పీడీ : శ్రీనివాస ప్రసాద్

విశాలాంధ్ర – పాకాల : ఉపాధి హామీ పథకం ద్వారా జరిగే పనులలో కూలీల సంఖ్యను పెంచాలని ఉపాధి హామీ పీడీ శ్రీనివాస ప్రసాద్ సిబ్బందిని ఆదేశించారు . గురువారం పాకాల మండలం గాదంకి గ్రామపంచాయతీ లో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహిస్తున్న కాలువ పూడిక తీత పనులు మామిడి మొక్కల పెంపకం పనులను శ్రీనివాస ప్రసాద్ పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన కూలీలతో మాట్లాడి ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతాల్లో కూలీలకు కల్పిస్తున్న సౌకర్యాలు గురించి ఆరా తీశారు. రోజువారీ కూలీ 300 రూపాయలు వచ్చే విధము గా పని చేసుకోవాలని వారికి సూచించారు . వేసవికాలంలో ఉపాధి కూలీలకు ఉపాధి కొరత లేకుండా పనులు కల్పించాలన్నారు. క్షేత్ర సహాయకులు కూలీల సంఖ్య పెంచాలని లేనిచో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారిని హెచ్చరించారు. అదే విధము గా కొత్త గా మామిడి మొక్కల పెంపకమును రైతులు ఉపయోగించు కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ కల్యాణి, టిఎలు గీత ,బాలకృష్ణ మరియు క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిన సంగవరం ప్రసాద్

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం చోడవరం గ్రామానికి చెందిన వైసీపీ నేత సంగవరం ప్రసాద్ గురు వారం తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఈయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు ఆధ్వర్యంలో సంగవరం ప్రసాద్ టీడీపీలో చేరినట్లు ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ఎర్రయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్, మునిరాజా, తాతయ్య, అశోక్, జనార్దన్ రెడ్డి, కాసరం మాధవయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేదురు మల్లి జనార్దన్ రెడ్డికి నివాళులర్పించిన నాయకులు

విశాలాంధ్ర-వెంకటగిరి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి డాక్టర్.నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వెంకటగిరి లోని నేదురుమల్లి నివాసంలో వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని నేదురుమల్లి జనార్దన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నేదురుమల్లి రాజ్య లక్ష్మి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి , వైఎస్ఆర్సిపి శ్రేణులు తదితరులు ఘనంగా నివాళులర్పించారు.

Format C-1

(for candidate to publish in Newspapers,TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil)No. 536 of 2011 (PublicInterest Foundation &Ors. Vs.Union of India &Anr.)

Name and address of candidate : **K Krupalakshmi**
Name of political party : **Yuvajana Sramika Rythu Congress Party**
(Independent candidates should write "Independent" here)
Name of Election: **Election for member of legislative Assembly of A.P.2024**
* Name of Constituency : **171-Gangadhara Nellore(SC)**
I, **K.Krupalakshmi** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No	Pending criminal cases				Details about cases of conviction for criminal offences	
	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed
1	Addl Junior Civil Judge Court Puttur.	FIR:41/20 24 14-04-2024	In FIR Stage Charge sheet not filed	FIR No:41/2024 Of Karvetinagaram police station chittoor.341,290,188 r/w 34 IPC on 14-04-2024 the Police alleged that the candidate and others joined unlawful assembly and wrongful Restraint and dis obedience to order duly promulgated by public servant by violating the model code of conduct of Election commission of India.	NIL	NIL

Sd/- **K Krupalaksmi**

మరుగుదొడ్లు కూల్చేవేతలో భక్తులకు తప్పని తిప్పలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ నాలుగవ గేటు వద్ద దుకాణ సముదాయం పక్కన ఎన్నో ఏళ్లుగా ఉన్న మరుగుదొడ్లను అధికారులు ఇటీవల కూల్చేశారు. నాలుగవ గేటు గుండా వచ్చే భక్తులకు, దుకాణ సముదాయం వారికి ఈ మరుగుదొడ్లు ఎంతో సౌకర్యంగా ఉండేవి. అలాంటి వాటిని ఆలయ అధికారులు ఎందుకు కూల్చేశారో అర్థం కావడం లేదు. ముక్కంటి దర్శనం కోసం వచ్చే భక్తులకు తగినన్ని మరుగుదొడ్లు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. సన్నిధివీధిలో కర్మక్రియల మండపం సమీపంలో రెండేళ్ల కిందట రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన మరుగుదొడ్లు ఇంతవరకు ప్రారంభానికి నోచుకోలేదు. ఇపుడు ఉన్న మరుగుదొడ్లను కూడా అధికారులు కూల్చేయడం విమర్శలకు తావిస్తోంది. అధికారులు ఇకనైనా స్పందించి ముక్కంటి భక్తులకు అవసరమైనన్ని మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంది.

నేటి నుంచి జావా యెజ్డి మోటార్ సైకిల్స్ మెగా సర్వీస్ క్యాంప్

విశాలాంధ్ర-తిరుపతి: జావా యెజ్డీ మోటార్‌సైకిల్స్ మెగా సర్వీస్ క్యాంప్‌ను ఈ నెల 10, 11 తేదీల్లో తిరుపతిలో నిర్వహించినట్లు ఆ సంస్థ పిఆర్వో గురువారం ప్రకటన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతికి తీసుకువస్తోంది. ఈ కార్యక్రమం తిరుపతిలో మే 10 నుండి మే 11 వరకు జరుగుతుంది. దీని ద్వారా ఈ ప్రాంతంలోని 2019, 2020 మోడల్‌ల జావా మోటార్‌సైకిల్ యజమానులకు ప్రత్యేకంగా సేవలను అందించనున్నారు. రేణిగుంట రోడ్ లోని నారాయణాద్రి హాస్పిటల్ కి ఎదురుగా తిరుపతి సబ్ రీసన్ వద్ద జోన్ మోటోలో జరిగే క్యాంపులో మోటార్‌సైకిళ్ల యజమానులు సమగ్ర వాహన ఆరోగ్య తనిఖీకి, ఎంపిక చేసిన విడిభాగాలను ఉచితంగా పొందడానికి అర్హులు అని, ఈ అవకాశాన్ని వినియోగదాల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తప్పుడు కథనాలతో ప్రజలను మోసగించవద్దు

టిడిపి పట్టణ కార్యదర్శి గిరిబాబు

విశాలాంధ్ర - పలమనేరు : పింఛన్ల పంపిణీ అంశంలో సాక్షి దినపత్రికలో ఎందుకింత కక్ష బాబు పేరిట ఈనెల 3వ తేదీన ప్రతిరితమైన కథనంలో అవాస్తవాలను ప్రచురించడాన్ని ఖండిస్తూ ఆ పత్రికపై పరువు నష్టం దావా వేస్తామని బాధితులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా పలమనేరు పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు మాట్లాడుతూ.... వైకాపా ప్రభుత్వం మరియు సాక్షి పేపర్ కు అవాస్తవాలను రాయడం తప్పుడు కథనాలను ప్రచురించి ప్రజలను మోసగించడమే పనిగా పెట్టుకుందన్నారు. ఈనెల మూడవ తారీఖున సాక్షి దినపత్రికలో బైరెడ్డిపల్లి మండలం చీలంపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ ముని రెడ్డి గారి తల్లి సావిత్రమ్మ, మరి అదే గ్రామానికి చెందిన జయమ్మలు చంద్రబాబు పాలనపై వ్యతిరేకంగా మాట్లాడినట్టు ఫోటోలతో సహా ప్రచురించారన్నారు. వారు టిడిపి సానుభూతిపరులు కావడంతో గత నాలుగు నెలలుగా వారి పింఛను సైతం ఈ ప్రభుత్వం తొలగించరన్నారు. అయితే ఈనెల పింఛన్లు తీసుకునేందుకు కష్టాలు పడ్డామంటూ సాక్షి దినపత్రికలో ప్రచురించడం సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి కథనాలను ప్రచురించిన వారిపై మరియు పరువు నష్టం దావా వే సున్నట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అనంతరం బాధితులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాధితుల కుమారులు మునిరెడ్డి మరియు మంజునాథ్ లు పాల్గొన్నారు.

దొంగ ఓట్లు వేయాలనుకుంటే జైలుకు వెళ్లడం ఖాయం

జనసేన నేతలతో కలిసి నిర్మాత ఏ ఎం రత్నం

విశాలాంధ్ర-తిరుపతి: 2024 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఈనెల 13వ తేదీ రానున్నదని.. దొంగ ఓట్లు వేయడానికి పాల్పడితే ఎవరికైనా సరే జైలు శిక్ష తప్పదని, ప్రముఖ సినీ నిర్మాత ఏఎం రత్నం హెచ్చరించారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియా ముందు జనసేన నేతలు డాక్టర్ పసుపులేటి ప్రసాద్, కిరణ్ రాయల్, అతికారి కృష్ణ, కూరగాయల లక్ష్మీపతి, రాజారెడ్డి, ఆకేపాటి సుభాషిని, కీర్తన, సుమన్ బాబు తదితరులతో కలిసి నిర్మాత రత్నం మాట్లాడుతూ జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చి రాక్షస పాలనను తరిమి కొట్టడానికి ఉమ్మడి కూటమిగా ఏర్పడి ఆయన చేస్తున్న పోరాటం తనకు నచ్చి పవన్ వెంట నడవడానికి సిద్ధమయ్యానన్నారు. రానున్నది నూటికి నూరు శాతం జనసేన, టిడిపి, బిజెపిల పాలనేనని, తిరుపతిలో ఆరణి శ్రీనివాసులు భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని కొనియాడారు. జనసేన టిడిపి అధినేతలు చంద్రబాబు పవన్ రాకతో తిరుపతిలో ఒకసారిగా వాతావరణం మారిందని పెద్ద ఎత్తున తిరుపతి పుర ప్రజలు ఓటమికే పట్టం పట్టబోతున్నారని డా. హరిప్రసాద్, కిరణ్ రాయల్ లు స్పష్టం చేశారు. రాష్ట్రానికి మంచి రోజులు వస్తున్నాయని, ప్రజా పరిపాలనలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయని ఈ సందర్భంగా వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

జగన్‌ను విమర్శిస్తేనే వీరికి జీవితం

విశాలాంధ్ర-తిరుపతి: సీఎం జగన్ ను విమర్శించిన వారికి పెద్దపేట వేసే కూటమి వారి ఆటలు ఎల్లకాలం సాగవని వై ఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమాని బొమ్మగుంట రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియా ముందు రజక నాయకులతో కలిసి బొమ్మగుంట మాట్లాడుతూ .. మొన్న తిరుపతి లో జరిగిన ఉమ్మడి కూటమి ర్యాలీ సభలో వారు చేసిన విమర్శలలో నిజాలు లేవని స్పష్టం చేశారు.

రాజకీయ వ్యాపారులకు బుద్ధి చెబుతాం:పులివర్తి నాని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :కొన్నిసార్లు ఆలస్యం అవ్వొచ్చు కానీ, అధర్మం పై ఎప్పుడు ధర్మమే గెలుస్తుందని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని' బాబు ఘూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం తిరుపతి రూరల్ మండలం, చిగురువాడ పంచాయితీలో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.పులివర్తి నాని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మేనిఫెస్టో లోని అంశాలపై అవగాహన కల్పించారు.రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అరాచక పాలన గురించి ప్రజలకు తెలియజేశారు.ప్రజాసేవ చేయటం కోసం రాజకీయాల్లోకి వచ్చానని చెప్పుకునే ఎమ్మెల్యే చేసేది మాత్రం వ్యాపారమని పులివర్తి నాని ఆరోపించారు. నియోజక వర్గాన్ని అభివృద్ధి పరుస్తామని గత రెండు సార్లు గెలుపొందిన చెవి రెడ్డి ఈసారి బంగ్లోలుకు మకాం మార్చాడని అన్నారు. దాదాపు 10ఏళ్లలో చెప్పుకోదగిన ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదన్నారు. 4 పదవులు అడ్డం పెట్టుకొని 5వేల కోట్లు ప్రజాధనాన్ని, ప్రకృతి సంపదను దోచేశారని తీవ్ర స్థాయిలో విమర్శించారు.తనను నమ్ముకున్న క్యాడర్ ను కూడా పక్కన పెట్టేశాడని వెల్లడించారు.పార్టీలో సెకండ్ లీడర్ లేకుండా అన్ని తానై ఏక చక్రాధిపత్యం సాగిస్తూ..రాచరిక పాలనను గుర్తు చేస్తున్నాడని చెప్పారు.ఆయన పాలనలో 10 ఏళ్లుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఈసారి ఎన్నికల్లో ఖచ్చితంగా బుద్ధి చెబుతారని పులివర్తి నాని పేర్కొన్నారు.ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్ర స్థాయిలో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని చెప్పారు.ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పులివర్తి నాని కోరారు.

తెలుగుదేశం గూటికి నందకుమార్

విశాలాంధ్ర-చిల్లకూరు: వల్లిపేడు గ్రామానికి గురువారం తెలుగుదేశం గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి పాశం సునీల్ కుమార్ విచ్చేశారు. తెలుగుదేశం పార్టీలోకి ముచ్చకాల నందకుమార్ పాశం మరియు పెంచలకోన పెనుశిల ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ తానంకి నానాజీ సమక్షంలో చేరారు. మండల టిడిపి అధ్యక్షులు ఉఛ్చూరు వెంకటేశ్వర్‌రెడ్డి , సీనియర్ నాయకులు ఎస్వీ ఆర్ తదితరులు ఉన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం

విశాలాంధ్ర - గూడూరు : చంద్రబాబును సీఎం, సునీల్ కుమార్ ను ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని టీడీపీ నాయకులు గూటూరు దయాసాగర్ అన్నారు. గురువారం చెన్నూరు గ్రామంలో మహాకూటమి నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13న జరిగే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. అలాగే బీజేపీ ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావును అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు గోవిందు శంకర్, కోటి, రావుల కేదార్ నాద్, పెంచలయ్య, మనోహర్, ప్రసాద్, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

షార్ లో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నందు జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను ఏప్రిల్ 14 నుంచి ఏప్రిల్ 20వ తేదీ వరకు నిర్వహించారు. అగ్ని ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ విషయంపై ఉద్యోగస్తులకు విద్యార్థులకు, విద్యార్థుల కుటుంబ సభ్యులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంజయ్ కుమార్ వాసుదేవన్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్యాస్ మరియు ఆయిల్ విభాగములో అగ్నిమాపక కార్యక్రమము గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి షార్ డైరెక్టర్ రాజరాజన్ అధ్యక్షత వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. గ్రూప్ డైరెక్టర్ గోపికృష్ణ, అగ్నిమాపక అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళకు కుట్టు మిషన్లు పంపిణి

విశాలాంధ్ర-కోట:-తిరుపతి జిల్లా కోట మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నమేడు గ్రామానికి చెందిన పెద్దింటి అనిత అనే ఒంటరి పేద మహిళకు కుట్టు మిషను,పరికరాలను సమితి అధ్యక్షులు అల్లం రమణయ్య,దాత ఓరుగంటి ఫణీంద్ర కుమార్ చేతుల మీదుగా అందజేశారు.

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: కనాకియా వాల్‌స్ట్రీట్, ఎ-వింగ్, 5వ అంతస్తు, యూనిట్ నం.501, 502, 511, 512, అంధేరి-కుర్లా రోడ్, చాకాల, అంధేరి ఈస్ట్, ముంబై, మహారాష్ట్ర-400093

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ("ది యాక్ట్") & ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 ("ది రూల్స్" నిబంధనల కింద

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఫెడ్‌ఫినా) అధీకృత అధికారియైన దిగువ సంతకందారు చట్టం యొక్క సెక్షన్ 13(2) కింద నిబంధనల 3తో చదివే చట్టంలోని సెక్షన్ 13(12 కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ నోటీసు అందిన తేదీనుంచి 60 రోజుల్లోగా సదరు నోటీసు(లు)లో పేర్కొన్నట్లుగా మొత్తం బకాయిని చెల్లించవలసిందిగా ఈ కింది రుణగ్రహీత(లు)కు పిలుపునిస్తూ డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత(లు) డిమాండు నోటీసు(ల)ను స్వీకరించకుండా తప్పించుకుంటున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు కాబట్టి నిబంధనల ప్రకారం గోడకు అతికించడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు అందజేత అమలు చేయబడుతున్నది. డిమాండు నోటీసు(ల)లోని అంశాలు ఈ క్రింద క్రింద సంగ్రహించబడ్డాయి:-

వ. నం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు ఒకవేళ అయితే ఆస్తి హక్కుదారు	హామీగా పెట్టిన ఆస్తులు/తనఖా ఆస్తుల వివరాలు	చట్టం లోని 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం బకాయి
1	రుణ ఖాతా నెం. FEDTPT0HL0483705 1) ఎం/ఎస్. బాలాజీ కూల్‌డ్రింక్ షాప్ (రుణగ్రహీత) 2. శ్రీమతి పి.సుధ, భర్త పి.శివాజీ నాయుడు (సహ-రుణగ్రహీత) 3. శ్రీ పి.శివాజీ నాయుడు తండ్రి ప్రతాపనేని నర్సింహులు నాయుడు (సహ-రుణగ్రహీత) ఇద్దరి నివాసం - 1 నుండి 3 వరకు నివాసం: డి.నం.20-19, విజయ్ నగర్ కాలనీ, కాల్వ గుంట గ్రామం, పెనుమూరు మండలం చిత్తూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-51712. ఆస్తి ఉన్నది: S.No.195/1,M.I.G ,ప్లాట్ నెం.179, హిల్ వ్యూ లేఅవుట్, శేషాచలం, మంగళం, చెన్నయ్యగుంట, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్- 517501	చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి రేణిగుంట సబ్-జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, మంగళం గ్రూప్, చెన్నయ్యగుంట రెవెన్యూ గ్రామ ఖాతాల సర్వే నెం.195/1, శేషాచలం హిల్ వ్యూ లేఅవుట్ ఎం.ఐ.జి. కేటగిరీ, ఎం.ఐ.జి ప్లాట్ నెం.179 ఇంటి స్థలం. సరిహద్దులు : తూర్పు: ప్లాట్ నెం.185 యొక్క స్థలం, దక్షిణం: ప్లాట్ నెం.178 యొక్క స్థలం, పశ్చిమం: 60 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.180 యొక్క స్థలం. తూర్పు నుండి పడమర రెండు వైపులా 60 అడుగులు లేదా 18.300 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణం రెండు వైపులా 45 అడుగులు లేదా 13.73 మీటర్లు, 2700 చదరపు అడుగులు లేదా 300 చదరపు గజాల విస్తీర్ణపు స్థలం. ఇందులో అన్ని అనుభవ హక్కులతో 2323 చదరపు అడుగుల స్టిల్ట్ ఫ్లోర్ మరియు 2323 చదరపు అడుగుల మొదటి అంతస్తుతో కూడి ఆర్‌సిసి భవనం. శ్రీ పి. శివాజీ నాయుడు సొంత ఆస్తి	తేదీ: 08.05.2024 తేదీ: 07.05.2024 నాటికి రూ.29,54,944/- (ఇరవై తొమ్మిది లక్షల యాభై నాలుగు వేల తొమ్మిది వందల నలభైనాలుగు రూపాయలు మాత్రమే) ఎన్‌పిఏ తేదీ: 05-04-2024

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు పరిపూర్ణమయ్యే తేదీ వరకు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చు మరియు దానితో పాటు పైన పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లించాలని దీని ద్వారా సూచించడమైనది.

ఫెడ్‌ఫినా హామీ ఉన్న రుణదాత అని మరియు రుణగ్రహీతలు (లు) పొందిన రుణ సదుపాయం స్థిరాస్తి/ఆస్తులు రుణగ్రహీత(లు) తనఖాగా ఉంచిన హామీగా పెట్టిన ఆస్తి(లు)పై హామీ ఉన్న రుణం అని రుణగ్రహీత(లు) గమనించవచ్చు. రుణగ్రహీత(లు) నిర్దీత గడువులోగా తమ బకాయిలను పూర్తి స్థాయిలో విడుదల చేయడంలో విఫలమైతే, సర్ఫేశీ చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం హామీగా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు అన్ని హక్కులను వినియోగించుకోవడానికి ఫెడ్‌ఫినా కలిగి ఉంటుంది. విక్రయం ద్వారా లేదా చట్టం మరియు నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా బదిలీ చేయడానికి మరియు చెల్లింపును గ్రహించడానికి పరిమితం కాదు. ఫెడ్‌ఫినా అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షిత ఆస్తులు(ల)ను అటాచ్ చేయడానికి మరియు/లేదా సీల్ చేయడానికి కూడా అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తుల(ల) విక్రయం తర్వాత, ఫెడ్‌ఫినాకు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, బ్యాలెన్స్ బకాయిలను తిరిగి పొందేందుకు ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా ఫెడ్‌ఫినాకు ఉంది. ఈ పరిహారం ఫెడ్‌ఫినాకు ఏ ఇతర చట్టం కింద అందుబాటులో ఉన్న అన్ని ఇతర నివారణలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సురక్షితమైన ఆస్తులను విడిపించుకోవడానికి చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కి, రుణగ్రహీత(లు) ఫెడ్‌ఫినా యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా పెట్టిన ఆస్తి(లు)ని పరిష్కరించడం లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఇతరత్రా ఏదైనా పద్ధతుల ద్వారా హామీగా పెట్టిన ఆస్తి(ల)ని బదిలీ చేయడం నుండి నిరోధించబడింది / నిషేధించడమైనది. మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ పని వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం చేసిన వారి నుండి దానిని పొందవచ్చును.

తేదీ : 10/05/2024, ప్రదేశము : ఆంధ్రప్రదేశ్ సం/- (అధీకృత అధికారి), ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

ప్రాణం ఉన్నంత వరకు వైసీపీలోనే కొనసాగుతాం..

భయభ్రాంతులకు గురిచేసిన టిడిపి నేతలు..: నెత్తకుప్పం నేతలు మేము అండగా ఉంటామంటూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి భరోసా..

విశాలాంధ్ర - రామచంద్రాపురం : ప్రాణం ఉన్నంత కాలం వైసిపి లోనే కొనసాగుతామని రామచంద్రాపురం మండలం నెత్తకుప్పం పంచాయతీ ఎల్వీ పురం (కట్లకనం)కు చెందిన వైసిపి సానుభూతి పరులు పేర్కొన్నారు. బుధవారం తుమ్మలగుంట తుడా ఛైర్మేన్, చంద్రగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకొని మేము నిజమైన వైసిపి సానుభూతి పరులమని స్పష్టం చేశారు. మాకు ముందస్తు సమాచారం లేకుండానే మాట్లాడాలని పిలిచి టిడిపి కండువాలు కప్పారని వాపోయారు. ఇలాంటి చర్యలను తాము వ్యతికేరించామన్నారు. అందుకు వారు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలోనే పని చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, సానుభూతి పరులు వీరే.. భార్గవి, నాగమణి, సంపూర్ణమ్మ, పద్మ, గౌరమ్మ, వెంకటమ్మ, గోవిందమ్మ, గురమ్మ, అమ్మనెమ్మ, జ్ఞానమ్మ, ధర్మ రెడ్డి, ధన లక్ష్మి, రాజమ్మ, ముని లక్ష్మి, గీత, సాకేలే, సుమతి, కృష్ణయ్య, బుచ్చి రెడ్డి, సావిత్రమ్మ, దేవి, అరుణాధ రెడ్డి, మోహన్ రెడ్డిలు ప్రభాకర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

చంద్రగిరి తలరాతను మార్చి చూపిస్తా

10 వేల మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు
యువత కోసం ప్రత్యేక మేనిఫెస్టో విడుదల
మీడియా సమావేశంలో పులివర్తి నాని వెల్లడి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :ఒక్క అవకాశం ఇస్తే 25 ఏళ్లుగా వెనుకబడిన చంద్రగిరి తలరాతను మారుస్తానని, కుటుంబ పాల నకు అవకాశం ఇవ్వనని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు.ఈ సందర్భంగా చంద్రగిరి నియో జకవర్గం యువత కోసం ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేశారు. గురువారం తిరుపతి రూరల్ మండలంలోని గ్రాండ్ రిడ్జ్ హొటల్ లో మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు.6మండలాల్లోని 10వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు.చంద్రగిరి మండలంలో మినీ ఐటి పార్క్ నెలకొల్పి 2,500 మందికి ప్రత్యక్షంగా, 3,500 మందికి పరోక్షంగా ఉపాధి... తిరుపతి రూరల్ మండలంలో మెడికల్, లైఫ్ సైన్సెస్ (ఆర్%డ%డి) క్లస్టర్ తీసుకువచ్చి అధునాతన కారిడార్ నిర్మాణం, 1000 మందికి ప్రత్యక్షంగా, 1500 మందికి పరోక్షంగా ఉపాధి...రామచంద్రాపురం మండలంలో మెడికల్ పరికరాల (ఇన్స్ట్రుమెంట్స్) తయారీ, వాటి అనుబంధ రంగాల పరిశ్రమను నెలకొల్పి 500 మందికి ప్రత్యక్షంగా, 1000 మందికి పరోక్షంగా ఉపాధి...పాకాల మండలంలో గార్మెంట్ పరిశ్రమను నెలకొల్పి 500 మందికి ప్రత్యక్షంగా, 500 మందికి పరోక్షంగా ఉపాధి...చిన్నగొట్టిగల్లు మండలంలో పల్ప్ ప్రాసెసింగ్ యూనిట్, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేసి 200 మందికి ప్రత్యక్షంగా, 300 మందికి పరోక్షంగా ఉపాధి...యర్రావారిపాళెం మండలంలో తిరుచానూరు, తిరుమల,తలకోన(టీటీటీ) లను అనుసంధానం చేస్తూ టూరిజం ప్యాకేజ్ తీసుకొచ్చి,ఎకో థీమ్ పార్కుల నిర్మాణం, 500 మందికి ప్రత్యక్షంగా 1000 మందికి పరోక్షంగా ఉపాధి అంశాలను మేనిఫెస్టో లో పొందుపరిచామన్నారు.అలాగే 10వ తరగతి, ఇంటర్ చదివే విద్యార్థులకు సరైన మార్గ నిర్దేశక తరగతులు నిర్వహించి, సన్మార్గంలో నడిపేందుకు తోడ్పాటును అందిస్తామన్నారు.యూత్ కాంప్లెక్స్ నిర్మించి కంప్యూటర్ సెంటర్, స్టడీ స్పేస్, లైబ్రరీ, ఇండోర్, అవుట్ డోర్ క్రీడా సముదాయాల నిర్మాణం, స్విమ్మింగ్,జిమ్ నిర్మించి యువతకు ఉచిత సభ్యత్వం కల్పిస్తామన్నారు2019 ఎన్నికల్లో ఎమ్మెల్యే కొన్ని వాగ్దానాలు చేశానని దురదృష్టవశాత్తు ఓడిపోవడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు. 2019 నుంచి 2024 వరకు ఒక ఇండస్ట్రీ, ఒక్క ఉద్యోగం రాలేదని విమర్శించారు.యువతను గంజాయి కి బానిసలు చేసి సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి దగ్గర 15 సంవత్సరాలు జెండా మోసిన నాయకులు ఒక్కరు లేరని,వెంట ఉండే నాయకులను కూడా ఎమ్మెల్యే ను నమ్మడం లేదన్నారు.. వారికి ఆయన స్వభావం అర్థమైందిమని తెలిపారు. యువతను మోసం చేసి లబ్ది పొందింది చెవిరెడ్డే నని మరోసారి స్పష్టం చేశారు.యువత పేరుతో మతం భూముల్లో క్రికెట్ నిర్వహించి భూములు కబ్జా చేశారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఈశ్వర్ రెడ్డి,వలపల దశరథ నాయుడు,శ్రీధర్ వర్మ లు పాల్గొన్నారు.

టీడీపీలోకి రాష్ట్ర శాప్ డైరెక్టర్ పి.వీరరాఘవులు రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాష్ట్ర శాప్ డైరెక్టర్ పి.వీరరాఘవులు రెడ్డి తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాప్ డైరెక్టర్ వీరరాఘవులు రెడ్డి మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందించడంతో పాటు అన్ని వర్గాల అభ్యున్నతికి సూపర్‌సిక్స్ పథకాల ద్వారా లబ్ది చేకూ రుతుందని తెలిపారు. పేదలకు సొంతింటి కల నిజం చేయడం టీడీపీ విధానమని, కూటమి అధికారంలోకి రాగానే నిరుద్యోగుల కల మొదటి డీఎస్సీ పైనే సంతకం ఉంటుందని టీడీపీ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధి తదనంతరం వైసీపీ అరాచకపాలనను బేరీజువేసుకుని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి మద్దతు పలకాలని తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. యువతకు ఉపాధి, ఎస్సి, ఎస్టిలకు సబ్‌ప్లాన్, వృద్ధులకు వికలాంగులకు పింఛన్ భరోసా, మహిళలకు సంక్షేమం, రైతులకు వ్యవసాయం, అమ్మ ఒడి, మహిళలకు ఆర్థికసాయం, ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఫ్రీ, మహిళలకు ఆర్‌టిసిలో ఉచిత ప్రయాణం ఇవన్నీ తెలుగు దేశం పార్టీతో సాధ్యమని, ఇవన్ని శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మె ల్యేగా బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి గెలిస్తే అమలు చేస్తారని, ప్రజలం దరికి మేలు చేకూరుతుందని తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. శ్రీకాళహస్తి టీడీపీలోకి వలసల కొనసాగుతూనే ఉన్నాయి. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ తెలుగుదేశం పార్టీ మరింత జోష్‌లో ముందుకు దూసుకెళుతున్నది. గురువారం శ్రీకాళహస్తి రురల్ మండలం, ముచ్చేవోలు గ్రామం నుంచి 20 మంది టీడీపీలో చేరారు. వీరికి శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ -జనసేన -బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాపిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, కన్నలి ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి. బొజ్జల రిషితా రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తెలుగుదేశం పార్టీతోనే మహిళా సాధికారత సాధ్యమని రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి భవిష్యత్ కోసం సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి ఈ ఎన్నికల్లో శ్రీ శక్తి సత్తా ఏమిటో చూపించాలని టిడిపి జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని పలు వార్డులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి కూటమి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేపట్టబోయే సంక్షేమ పథకాలకు ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా రిషితా రెడ్డి మాట్లాడుతూ మహిళల కోసం అన్న ఎన్టీఆర్ ఎన్నో విప్లవాత్మక పథకాలు తీసుకొచ్చారని దేశంలో ఎక్కడలేని విధంగా ఏపీలో మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం హయాంలో డాక్రా సంఘాలకు రూ .ఐదు లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇచ్చేదని జగన్ అధికారంలోకి వచ్చాక దాన్ని రూ .3 లక్షలకు కుదించారని దాన్ని రూ. 10 లక్షలకు పెంచుతామని తెదేపా జనసేన మేనిఫెస్టోలో ప్రకటించారని దీనివల్ల కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. అదేవిధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం లో తన మామ మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయంలో జరిగిన అభివృద్ధి తప్ప గడచిన ఐదేళ్లలో అభివృద్ధి అన్నది ఎక్కడ లేదని ముక్కంటి ఆలయంలో అవినీతి అక్రమాలు భూకబ్జాలు విపరీతంగా పెరిగిపోయానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం టిడిపి జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని అన్ని వర్గాల ప్రజలు ఆదరించి ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించి శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలను కోరారు.

యువత చూపు వైసిపి వైపు..

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలంలో యువత వైసీపీ వైపు చూస్తున్నారు.ప్రజలకు సేవ చేయాలనుకున్న యువతకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.మండల పరిధిలోని బ్రాహ్మణపట్టు పంచాయతీలో టీడీపీకి చెందిన యువత 20 మంది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. గురువారం తుమ్మలగుంట నివాసం వద్ద తుడా చైర్మన్,చంద్రగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారికి కండువాలు కప్పి స్వాగతించారు.పార్టీలో చేరిన యువకులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చిత్రంతో కూడిన టీ షర్ట్ లతో ఆకట్టుకున్నారు.అంతకు ముందు చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేశారు. యువ నాయకుడు,భవిష్యత్తు తరాల ఆశాజ్యోతి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గెలుపు కోసం తాము సిద్ధం అంటూ స్పష్టం చేశారు.అఖండ మెజారిటీతో గెలిపించుకునేందుకు బాధ్యతగా పనిచేస్తామని వెల్లడించారు.వైఎస్ఆర్సీపీ లో కష్టపడే ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందన్నారు.టీడీపీ నుండి వైసీపీలో చేరిన వారిలో పవన్ కుమార్, రూపేష్, ఈశ్వర్, సోము, పెరుమాళ్, దాస్, యశ్వంత్, లోకేష్, సూరిబాబు, హరీష్, సాగర్, మనోజ్, ఈశ్వర్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ పట్టు పంచాయతీ అధ్యక్షులు కె.డిల్లీ బాబు పాల్గొన్నారు.

సత్యవేడు లో పలువురు వైసిపి నాయకులు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం అలిమేలు మంగాపురం గ్రామంలో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సత్యవేడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం బుధవారం రాత్రి ఏఎం పురం గ్రామంలో పర్యటించారు.ఈ నేపథ్యంలో మాజీ గ్రామ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏయం పురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు శంకర్ రెడ్డి (చిట్టి రెడ్డి)తో నాగరాజు నాగిరెడ్డి, పురుషోత్తం,జైకృష్ణ,హరిబాబు,బాలాజీ,కార్తీక్ తదితరులతోపాటు మరో 15 మంది వైఎస్ఆర్సిపి కార్యకర్తలు టిడిపి పార్టీలోకి చేరారు.వీరందరికీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్కి చంద్రబాబునాయుడు లాంటి ముఖ్యమంత్రి పాలన అవసరమని ఆయన అనుసరిస్తున్న విధి విధానాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా టిడిపి తీర్థం పుచ్చుకున్న చిట్టిరెడ్డి తెలిపారు.

అబద్దాలు చెప్పడంలో బాబు దిట్ట... రామ్ కుమార్ రెడ్డి ధ్వజం

విశాలాంధ్ర - వెంకటగిరి : అబద్ధాలు చెప్పడం, ప్రజలను మభ్య పెట్టి మోసం చేయడంలో టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు దిట్ట అని వైఎస్ఆర్సిపి వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలియజేశారు, స్థానిక అయిన నివాసంలోని ఎన్ జే ఆర్ భవన్ లో విలేకరులతో ఇష్టాగోష్టి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో టిడిపి ఓటర్లకు 2000 రూపాయలు పంచడంలో ముందు ఉందని ప్రముఖంగా ప్రచురించారన్నారు. ఇదే నిజమైతే ఓటర్లకు డబ్బు పంపిణీ నేరం గా పరిగణించే ఎన్నికల కమిషన్ సుమోటోగా స్వీకరించి ఆ పార్టీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు టిడిపి కండువా కప్పుకొని వెలికంటి రమణారెడ్డి టిడిపిలో చేరారని రాయడం ఏమంటున్నారు. సీఎం వైఎస్ జగన్ చదువుతో పదవులు పొందిన ఏఎంసీ చైర్మన్లు, పెంచలకోన దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ను వారి పదవీకాలం ముగిసిన తర్వాత టిడిపిలో చేరారని,

చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయమే లక్ష్యంగా పనిచేస్తాం

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ :మా అభిమతం "జగన్ నినాదం".. చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయమే లక్ష్యంగా పనిచేస్తామని తిరుచానూరు టిడిపి సానుభూతి పరులు స్పష్టం చేశారు.తిరుచానూరు టిడిపి సానుభూతిపరులు 100 మందికి పైగా యువత సర్పంచ్ రామచంద్రా రెడ్డి ఆద్వర్యంలో వైసిపి కండువాలు కప్పుకున్నారు.గురువారం తుమ్మలగుంట నివాసం వద్ద తుడా ఛైర్మేన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదంతో హెూరెత్తించారు. ప్రతి ఒక్క యువతకు పార్టీ కండువా కప్పిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారిని స్వాగతించారు.అంతకుముందు వారు పుష్పగుచ్ఛం అందజేశారు.దుశ్శాలువతో సత్కరించారు.బ్యాలెట్ లో వరుస నంబర్ - 1.. ఫ్యాన్ గుర్తుకే మా ఓటు వేయడంతో పాటు అందరికీ చెవిరెడ్డి కుటుంబం సేవ దృక్పథాన్ని తెలియజేసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయిస్తామని స్పష్టం చేశారు.కరోనా,వరదల సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,తుడా ఛైర్మేన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేసిన సేవను గుర్తు చేసుకున్నారు.ప్రజలు నమ్మి ఓటు వేసి ఎమ్మెల్యేగా చేసిన ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేసిన చెవిరెడ్డి కుటుంబం పట్ల ప్రజలు మద్దతుగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అఖండ మెజారిటీతో విజయం సాధిస్తారని వెల్లడించారు. యువత భవితకు భరోసా...తిరుచానూరు నుండి టిడిపి సానుభూతి యువత వైసీపీకి మద్దతు పలుకుతూ పార్టీలో చేరడం శుభపరిణామం అని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు.వైసీపీ సిద్ధాంతాలు నచ్చి,ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సేవగుణాన్ని మెచ్చి,నా పట్ల ఎంతో విశ్వాసంతో పార్టీలోకి విచ్చేసిన ప్రతి ఒక్క యువతకు పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని హామీ ఇచ్చారు. అండగా ఉంటామని..ఆదరించాలని కోరారు.పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కష్టపడాలని తెలియజేశారు.మీ అభిమానాన్ని, ఆశీర్వాదాన్ని,స్నేహాన్ని ఎప్పటికీ మరువలేనని చెప్పారు. వైసీపీ కండువాలు కప్పుకున్న వారిలో.. మురళీ, శరత్ కుమార్, రాజేష్, చందు, కళ్యాణ్, సాయి, అఖిల్, తరుణ్, బాలాజీ, నరసింహా, రాజేష్, పవన్, వెంకటేష్, తులసి, ఉదయ్, హేమంత్, నాయక్, గణేష్, జానీ, నాగసాయి,వంశీ, అశోక్, బాలాజీ, యుగంధర్, సతీష్, విష్ణు, వెంకీ, నవీన్, మణి , ప్రేమ్, డిల్లీ, ఉదయ్, కుమార్, వెంకటేష్, భానుప్రకాష్, వాసు, నాగ, సునీల్, మధు, భాస్కర్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో తిరుచానూరు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ శ్రీధర్ రెడ్డి, ఇతర పార్టీ నాయకులు సునీల్, లోకేష్, హరి, శర్వణ, సూరి, మునికృష్ణలు ఉన్నారు.

ఎర్రదండు కదిలింది

- తిరుపతిలో సీపీఐ ఎన్నికల ప్రచార హోరు

సిపిఐ తిరుపతి అసెంబ్లీ అభ్యర్థి మురళిని గెలిపించాలని కోరుతూ రేణిగుంట రోడ్డులోని కృష్ణారెడ్డినగర్‌లో విస్తృత ప్రచారంలో సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ, సీపీఐ రాష్ట్రకార్యదర్శివర్గసభ్యులుహరినాథరెడ్డి

అక్రమ మద్యం, నగదు పంపిణీపై

పూర్తి నిఘా ఉంచాలి

- సాధారణ పరిశీలకులు షాదిక్ ఆలం

విశాలాంధ్ర -చిత్తూరు : ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం, నగదు పంపిణీ పై మరింత కట్టుదిట్టంగా నిఘా వ్యవస్థ పని చేయాలని చిత్తూరు పూతలపట్టు పలమనేరు కుప్పం సాధారణ పరిశీలకులు షాదిక్ ఆలం పేర్కొన్నారు.గురువారంజిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో చిత్తూరు,పూతలపట్టు పలమనేరు,కుప్పం సాధారణ పరిశీలకులు షాదిక్ ఆలం,పోలీస్ అబ్జర్వర్ అరవింద సాల్వే వ్యయ పరిశీలకులు రోహన్ ఠాగూర్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ ఏడు నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు షాదిక్ ఆలం మాట్లాడుతూ. పోలింగ్ రోజు దగ్గర పడు తున్నందున అక్రమ మద్యం, నగదు పంపిణీ పై నిఘా ను పెంచాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని,పోలింగ్ రోజున ఏజెంట్ సమక్షంలో మాక్ పోల్ ను నిర్వహించాలన్నారుజిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ లో అత్యంత కీలకమైన ఘట్టం మే 13న పోలింగ్ నిర్వహణ అని పోలింగ్ ప్రక్రియ లో ఎటువంటి లోటు పాట్ల కు తావు లేకుండా సజావుగానిర్వహించేందు కుఅన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలన్నారు. స్వేచ్ఛ గా,శాంతియుతవాతావరణం లో పోలింగ్ నిర్వహణ కు తగు ముందస్తు ప్రణాళిక తో పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. పోలింగ్ సిబ్బంది అందరికీ గుర్తింపు కార్డులను మంజూరు చేయాలన్నారు. రిసెప్షన్ కౌంటర్ నందు చెక్ లిస్ట్ మేరకు పోలింగ్ కు అవసరమైన సామాగ్రిని పంపిణీ చేయాలని తెలిపారు బిఎల్ఓ లకు ఈనెల 11న వెబ్ కెమెరాలు నిర్వహణపై శిక్షణ ఇవ్వాలని తెలిపారు. నియోజకవర్గాలకు కేటాయింపబడ్డ ఈవీఎం టెక్నీషియన్లు అందరిని అందుబాటులో ఉంచుకొని ఈవీఎంల నిర్వహణలో సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైనట్ల యితే వెంటనే స్పందించాలన్నారు ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటరు సమాచార కేంద్రం ను ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 12న నియోజకవర్గం పరిధిలో రిసెప్షన్ కేంద్రంలో అవసరమైన కౌంటర్ల నిర్వహణ కు కేటాయించి సిబ్బందికి తగు శిక్షణ ఇవ్వాలని తెలిపారు..ఈనెల 12 న పోలింగ్ విధుల నిమిత్తం వచ్చే సిబ్బంది కి అవసరమైన భోజనం ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలన్నారు.పోలింగ్ రోజున కూడా నియోజక వర్గ స్థాయి లో గల కంట్రోల్ రూమ్ ద్వారా అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళి ని సమీక్షించాలన్నారు.పోలీస్ పరిశీలకులు అరవింద సాల్వే మాట్లాడుతూ.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో శాంతి భద్రతల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయడం తో పాటు పోలీస్ అధికారులు అప్రమత్తంగాఉండాలన్నారు.వ్యయ పరిశీలకులు రోహన్ ఠాగూర్ మాట్లాడుతూ బార్డర్ చెక్ పోస్ట్ లలో ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు మరింత బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు,పలమనేరు,కుప్పం,జెడి నెల్లూరు, పూతల పట్టు, నగరి,పుంగనూరు ఆర్ ఓ లు మనోజ్ రెడ్డి, శ్రీనివాసులు,వెంకట శివ, చిన్నయ్య,వెంకటరెడ్డి, మధుసూదన్ రెడ్డి, సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

కార్వేటి నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశా...

నా బిడ్డను ఆశీర్వదించండి

- డిప్యూటీ సీఎం నారాయణస్వామి

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరం మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశానని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. గురువారం గాండ్ల మిట్ట కూడలిలో ఆయన మాట్లాడుతూ కార్వేటి నగరంలో సిమెంట్ రోడ్లు, స్కంద పుష్కరణలో నీరాలి మండపం, కుమారగిరి కొండపై శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయానికి కోటి రూపాయలు నిధులు మంజూరు, కార్వేటి నగరంలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం, ఆలతూరులో వరద వెంకటేశ్వర స్వామి దేవాలయం టిటిడిలో చేర్పించడం, డిప్యూటీ సీఎం అన్నారు. గురువారం పోలీస్ స్టేషన్ నుండి వేణుగోపాల స్వామి ఆర్చి వరకి వైసీపీ కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. దారి పడవన వైసిపి పార్టీ పాటలకు స్టెప్పులతో అదరగొట్టారు. ఎండను సైతం లెక్క చేయకుండా స్టెప్పులు పలువురిని ఆకట్టుకుంది. మంత్రి మాట్లాడుతూ నా బిడ్డ కృపాలక్ష్మిని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓట్లను కోరారు. సీఎం జగన్మోహన్ రెడ్డి నిరుపేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశారని కొనసాగాలంటే జగనన్నను గెలిపించుకోవాలని ఓటర్లను కోరారు. డబ్బులు ఉన్న మాయగాళ్ళకే టికెట్ ఇచ్చారని ఎద్దేవ చేశారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి మాట్లాడుతూ మా నాన్నను ఆదరించినట్లుగానే నన్ను కూడా ఆదరించాలని అక్క చెల్లెల్ని, అన్నా తమ్ముళ్లను జగనన్న కుటుంబ సభ్యులను కోరారు. కార్వేటి నగరంలో జాతరను తలపించే విధంగా

ఎటు చూసినా జనం ఉండడం విశేషం. కార్వేటి కార్యకర్తలు, యువత ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని, చెల్లెలు ప్రతిభాగాం ధీని, ఎంపీపీ లతా బాలాజీని, స్థానిక సర్పంచి ధనంజయవారమును గజమాలతో స్వాగతం పలికారు. అంతకుముందు ఎంపీపీ లతా బాలాజీ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా 90 కోట్లతో డిప్యూటీ నారాయణస్వామి కార్వేటి నగరం మండలాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి ఆలయ చైర్మన్ కేశవరెడ్డి, జిల్లా కోశాధికారి ధనుంజయ రెడ్డి, మండల కో ఆప్షన్ నెంబర్ ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మొదటి సంఘ డైరెక్టర్ సుగుణమ్మ, సింగల్ విండో అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి దేవకి లోకనాథ్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణ యాదవ్, వైసిపి నాయకులు ఇవి చందు రాజు, వి హమీద్ భాష, బండి జగదీశ్వర్ రెడ్డి, జె సి ఎస్ చైర్మన్ పురంధర్, ధన శేఖర్ వర్మ, లోకనాథ్ నాయుడు, శివ ప్రకాష్ మొద లి, శేషాద్రి, నవీన, వెంకటేష్, వెంకటరత్నం మునికృష్ణ, నందగోపాల్,, జేమ్స్, విజయ లు రెడ్డి, పురుషోత్తం రాజు,దాము,దొరబాబు,మురళి, ఆర్ముగం అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

దొంగ ఓట్లతో గెలిచేందుకు భూమన చూస్తున్నారు

- ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర-తిరుపతి: అవినీతి సొమ్ము, దొంగ ఓట్లతో తన కొడుకుని గెలిపించుకునేందుకు భూమన కరుణాకర్ రెడ్డీ చూస్తున్నారని తెలుగుదేశం...బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు అన్నారు. తిరుపతిలో నలభై రెండు వేల ఓట్ల స్లిప్పులు వెనక్కి రావడం వెనుక దొంగ ఓట్ల చేరికలే కారణమని ఆయన ఆరోపించారు. గురువారం ఉదయం స్థానిక రాఘవేంద్ర నగర్ కాలనీలోని టిడిపి ఆఫీసులో కాలనీవాసులతో ఆరణి శ్రీనివాసులు సమావేశమైయ్యారు. అప్రూవ్డ్ కాలనీ అయిన రాఘవేంద్ర నగర్ ను హథిరాంజీ మఠం పేరుతో బ్లాక్ లిస్ట్‌లో పెట్టినట్లు కాలనీవాసులు ఆరణి శ్రీనివాసులు దృష్టికి తీసుకొచ్చారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని ప్రభుత్వం ఏర్పాటు కాగానే సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తిరుపతిలో దొంగ ఓట్ల నియంత్రణకు ఎన్నికల సంఘం కఠినంగా వ్యవహరించాలని మీడియాతో మాట్లాడుతూ ఆరణి శ్రీనివాసులు కోరారు. దొంగ ఓట్ల తొలగింపుకు ఎన్డీఏ కూటమి మొదటి నుంచి పోరాటం చేసినట్లు ఆయన తెలిపారు. ముప్పయ్ నాలుగు వేల దొంగ ఓట్లు చేర్పించారని మేం ఆరోపిస్తే నేడు నలభై రెండు వేల ఓట్ల స్లిప్పులు వెనక్కు రావడం అంటే అవి దొంగ ఓట్లేనని ఆయన ఆరోపించారు. అవినీతి సొమ్ము, దొంగ ఓట్లతో తన కొడుకును గెలిపించుకునేందుకు భూమన కరుణాకర్ రెడ్డి చూస్తున్నారని దీన్ని పూర్తిస్థాయిలో తెలుగుదేశం, జనసేన, బిజేపి శ్రేణులు అడ్డుకుంటాయని ఆయన అన్నారు. మార్పు కోసం జనసేన ఎన్నికల గుర్తైన గాజు గ్లాసుకు ఓటేసి తనను గెలిపించాలని ఆయన కోరుతూ ఎంపికి కమలం గుర్తుకు ఓటేసి వరప్రసాద్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సుగుణమ్మ, మోహన్, శ్రీధర్ వర్మ,శ్రీహరి నాయుడు, రాఘవేంద్రనగర్ కాలనీ అసోషియేషన్ ప్రతినిధులు వెంకటయ్య నాయుడు, శ్రీనివాస రాజు, వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

కొండకు మూడు రోడ్లు వద్దు

- వైసీపీని గెలిపిస్తే తిరుమలకు మూడో దారితో దోపిడి ఖాయం

విశాలాంధ్ర -తిరుపతి: ప్రస్తుతం తిరుమలకు వెళ్లే రెండు ఘాట్ రోడ్లు వాహనాలు వెళ్ళేందుకు.. అనుకూలంగా ఉంటూ అరాచక దుష్ట శక్తుల భారీన పడకుండా.. శ్రీవారిని భక్తులు దర్శించుకుంటున్నారని అదే మళ్లీ వైసిపి పాలనలోకి వస్తే ... కడప ను కేంద్రంగా పాలించే వైకాపా అధిష్టానం కోడూరు నుండి తిరుమల శ్రీవారి వద్దకు వెళ్లడానికి మూడవ మార్గాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ... తద్వారా పవిత్ర పుణ్యక్షేత్రాన్ని అపవిత్రం చేయడం జరుగుతుందని... తెలుగుదేశం పార్టీ నేతలు తిరుపతి కార్పోరేటర్లు ఆర్ సి.ముని కృష్ణ , అన్న అనిత యాదవ్ , అన్నా సంధ్యా యాదవ్ , సికే రేవతి , కల్పనా యాదవ్ తదితరులు విమర్శిస్తూ మాట్లాడుతూ.... హలో తిరుపతి బై బై వైసీపీ అంటూ స్థానిక వైకాపా ప్రధాన నేతలను విమర్శించారు. మన తిరుమలను మనమే కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కమిషన్ల కోసం కొత్త గుళ్ళు , కొత్త రోడ్లు అన్ని కొత్తవి గా మార్చి కమిషన్ల ద్వారా కోట్లు ఆర్జించారని ఆరోపించారు.వైకాపా ను అంతం చేయాలంటే ఉమ్మడి కూటమి పార్టీలను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థి ఆరని శ్రీనివాసులను అలాగే ఎంపీ అభ్యర్థి వరప్రసాదును అఖండ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లను కోరారు.